
FLASH INDIA NEWS
www.flashindianews.com
# ఫ్లాష్ ఇండియా
తెలుగు దినపత్రిక
FLASH INDIA TELUGU DAILY
RNI NO. APTEL/2010/33229
TELANGANA RISING 2047
సంపుటి : 16 | సంచిక :158 | శనివారం 26.07.2025 | ఎడిటర్ :కొమరాజు శ్రీనివాసులు | పేజీలు :08 | వెల : రూ 2/-

## తెలంగాణ సచివాలయంలో ప్రమాద ఘంటికలా..?



- తెలంగాణ సచివాలయంలో మరోసారి విరిగిపడ్డ పెచ్చులు
- భయాందోళనకు గురైన సచివాలయ సిబ్బంది 06
- సీఎం కాన్వాయ్ వచ్చే మార్గంలోనూ కూలిన పెచ్చులు
- గత వారం రోజుల నుంచి సచివాలయం కు రిపేర్లు చేస్తున్న సిబ్బంది

## రెస్టారెంట్ ఉద్యోగికి రూ.4.60 కోట్ల జీఎస్టీ..

- నంద్యాల జిల్లాలో జీఎస్టీ కలకలం
- రెస్టారెంట్ ఉద్యోగికి రూ.4.60 కోట్ల జీఎస్టీ
- ఫిర్యాదు తీసుకోని హైదరాబాద్ పోలీసులు 05

## ఆస్కార్ అవార్డు కాదు భాస్కర్ అవార్డు ఇవ్వాలి..!

### రాహుల్ ది ఏ కులం?



- ఆయన బ్రాహ్మిణా? గాయత్రీ మంత్రం వచ్చా?
- రేవంత్ కు భాస్కర్ అవార్డు ఇవ్వాలె
- నేను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయ
- ప్రభుత్వం ఇవ్వకుంటే పార్టీ తరపున బీసీలకు 42% రిజర్వేషన్లు : బీజేపీ స్టేట్ చీఫ్ 03

## సీఎంలో అపరిచితుడు ఉన్నాడు..

- కామారెడ్డి జిల్లా లింగంపేటలో బీఆర్ఎస్ పార్టీ ఆర్మగర్జన సభ..
- రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులు ఇంకా అందలేదు..
- సీఎంలో అపరిచితుడు ఉన్నాడు.. కేటీఆర్ ఘాటు విమర్శలు 03



# మోదీ ప్రభుత్వం కుట్రతోనే జనగణనను ఆపేసింది

### తెలంగాణలో కులగణనతో దేశంలో రాజకీయ భూకంపం

- రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ డేటా ఉంది
- కులగణన విజయవంతంగా నిర్వహించారు ఓబీసీ
- నేతల చరిత్ర పాఠ్యాంశాల్లో ఎందుకు పెట్టరు?
- ఇంగ్లీష్కు దళిత, గిరిజనులకు దూరం చేసే కుట్ర మత
- విద్వేషాలను పెంచుతున్న మోదీ ప్రభుత్వం భాగీదారి
- న్యాయ సమ్మేళన్ లో రాహుల్ గాంధీ 02

" నేను 21 ఏండ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. వెనక్కి తిరిగి చూసుకుంటే తప్పుచేశానని నాకు అర్థమవుతోంది. నేను ఓబీసీలకు రాజ్యాంగపరమైన రక్షణలు కల్పించలేదు. ఆ సమయంలో మీ సమస్యలను లోతుగా అర్థం చేసుకోలేకపోయాను. ఓబీసీల చరిత్ర గురించి, మీ సమస్యలపై, ఇంకా కొంచెం ఎక్కువగా నాకు తెలిసి ఉంటే, నేను ఆ సమయంలోనే కులగణన నిర్వహించి ఉండేవాడిని. దీనికి నేను విచారిస్తున్నాను. ఇది నేను చేసిన తప్పు. ఇది కాంగ్రెస్ పార్టీ తప్పు కాదు. నా తప్పు, దానిని సరిదిద్దుకోబోతున్నాను"

**భారత రాజకీయ ముఖచిత్రాన్నే మార్చేసింది**
**సునామీ తర్వాతే తెలిసింది వెయ్యి కిలోమీటర్ల క్రాక్ వచ్చిందని..**
**తెలంగాణలో చేపట్టిన కులగణన కూడా అలాంటిదే**



దేశవ్యాప్తంగా జనగణనతోపాటు కులగణను చేపట్టాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. జన గణనతోనే దేశం ఎక్స్ రే, స్కానింగ్ రిపోర్టు తెలుస్తుంది..సరైన డేటా ఉన్నప్పుడే ఎవరి ప్రాతినధ్యం ఎంతనేది తెలుస్తుందన్నారు. దేశంలో కుల, మత రాజకీయాలు పెరిగాయ్.. మోదీ ప్రజల ప్రభుత్వం ప్రజల మధ్య విద్వేషాలు పెంచుతోంది..కుట్ర పూరితంగానే మోదీ ప్రభుత్వం జనగణన

## శ్రీలక్ష్మికి హైకోర్టులో ఎదురుదెబ్బ

- ఓబులాపురం మైనింగ్ కేసులో మరో కీలక ట్విస్ట్
- వెలుగులోకి వచ్చింది ఈ వివాదాస్పద కేసులో
- శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టు నుంచి గట్టి ఎదురుదెబ్బ తగిలింది 02




ఓబుళాపురం మైనింగ్ కంపెనీ కేసులో శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టు నుంచి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో శ్రీలక్ష్మి నిందితురాలిగా ఉన్నారని హైకోర్టు తీర్పు వెలువరించింది. శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్ను కూడా కోర్టు తిరస్కరించింది. ఈ తీర్పుతో, ఈ కేసు ఇప్పుడు సీబీఐ కోర్టులో విచారణకు వెళ్లనుంది.

## చరిత్ర సృష్టించిన ఇండియన్ రైల్వే..

- హైడ్రోజన్ రైలుతో చరిత్ర సృష్టించిన ఇండియన్ రైల్వేస్..
- చెన్నైలో తొలిసారి హైడ్రోజన్-పవర్ కోచ్ పరీక్ష సక్సెస్..
- భారత్ రైల్వే టెక్నాలజీలో అగ్రస్థానికి చేరుతుంది: అశ్విని వైష్ణవ్.. 05

భారత రైల్వే చరిత్ర సృష్టించింది. గ్రీన్ రైల్ ఆవిష్కరణలో భాగంగా, భారత్ తన మొదటి హైడ్రోజన్-శక్తితో నడిచే రైలు కోచ్ను విజయవంతంగా పరీక్షించింది.








# శ్రీలక్ష్మికి హైకోర్టులో ఎదురుదెబ్బ

**హైదరాబాద్ ,ఫ్లాష్ ఇండియా :** ఓబుళాపురం మైనింగ్ కంపెనీ కేసులో శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టు నుంచి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో శ్రీలక్ష్మి నిందితురాలిగా ఉన్నారని హైకోర్టు తీర్పు వెలువరించింది. శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్ ను కూడా కోర్టు తిరస్కరించింది. ఈ తీర్పుతో, ఈ కేసు ఇప్పుడు సీబీఐ కోర్టులో విచారణకు వెళ్లనుంది. సీబీఐ, ప్రతివాదుల వాదనలను హైకోర్టు జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది.ఈ కేసు 2006లో శ్రీలక్ష్మి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదలైంది. ఓబుళాపురం మైనింగ్ లీజ్ వ్యవహారంలో శ్రీలక్ష్మి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీబీఐ ఆరోపించింది. లీజుల కేటాయింపులో నిబంధనలను ఉల్లంఘించి, అక్రమ రీతిలో అనుమతులు మంజూరు చేశారని సీబీఐ వాదనలు వినిపించింది. ఈ వాదనలతో హైకోర్టు ఏకీభవించింది.సీబీఐ పేర్కొన్న విధంగా, శ్రీలక్ష్మి తన అధికారాన్ని దుర్వినియోగం చేసి, మైనింగ్ లీజుల కేటాయింపులో అవకతవకలకు పాల్పడ్డారని న్యాయస్థానం గుర్తించింది. ఈ నేపథ్యంలో, శ్రీలక్ష్మి దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌ను కూడా హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. గతంలో సుప్రీంకోర్టు ఈ కేసు విచారణను మూడు నెలల్లో పూర్తి చేయాలని హైకోర్టుకు ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు, తెలంగాణ హైకోర్టు మూడు నెలల్లో విచారణను పూర్తి చేసి తీర్పు వెలువరించింది.అంతకుముందు, 2022లో తెలంగాణ హైకోర్టు శ్రీలక్ష్మిని ఈ కేసు నుంచి డిశ్చార్జ్ చేస్తూ తీర్పు ఇచ్చింది. అయితే, ఈ తీర్పు ప్రతివాదుల వాదనలను పరిగణనలోకి తీసుకోకుండా ఇచ్చిందని సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీంతో సుప్రీంకోర్టు ఈ కేసును మళ్లీ విచారించాలని తెలంగాణ హైకోర్టుకు ఆదేశాలు జారీ చేసింది.తాజా విచారణలో హైకోర్టు శ్రీలక్ష్మిని ఓబుళాపురం మైనింగ్ కేసులో నిందితురాలిగా తేల్చింది. ఈ తీర్పుతో, శ్రీలక్ష్మి డిశ్చార్జ్ పిటిషన్ తిరస్కరణకు గురైంది. ఇప్పుడు ఈ కేసు సీబీఐ కోర్టులో విచారణకు వెళ్లనుంది. ఇక్కడ శ్రీలక్ష్మిపై ఆరోపణలపై పూర్తి స్థాయి ట్రయల్ జరగనుంది.ఓబుళాపురం మైనింగ్ కేసు ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత చర్చనీయాంశమైన కేసుల్లో ఒకటి. ఈ కేసులో అధికారులు, రాజకీయ నాయకులు, మైనింగ్ కంపెనీల మధ్య సంబంధాలు, అక్రమాలపై సీబీఐ దర్యాప్తు చేపట్టింది. శ్రీలక్ష్మి వంటి ఉన్నతాధికారులపై ఆరోపణలు ఈ కేసును మరింత సంక్లిష్టం చేశాయి. హైకోర్టు తీర్పు ఈ కేసులో కీలకమైన ట్విస్ట్ అని చెప్పవచ్చు.

# రాజకీయ ఒత్తిడికి తలొగ్గొద్దు..

**హైదరాబాద్ ,ఫ్లాష్ ఇండియా :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు అంగన్ వాడీలను దేశానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నామని మంత్రి సీతక్క అన్నారు. ఇందులో భాగంగా అనేక మార్పులు తీసుకువస్తున్నామని చెప్పారు. ఇటీవల టీజీపీఎస్సీ ద్వారా నూతనంగా చైల్డ్ డెవలప్ మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్లుగా ఎంపికైన 23 మందికి ఇవాళ సచివాలయంలో మంత్రి సీతక్క నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన సీడీపీవోలకు అభినందనలు తెలిపిన సీతక్క.. సీడీపీవోలు మహిళా శిశు సంక్షేమ శాఖ వెన్నెముక లాంటివారని మీరంతా ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు లొంగాల్సిన అవసరం లేదన్నారు. స్వేచ్ఛగా అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ సేవా దృక్పథంతో, మానవతతో పనిచేసే శాఖ అని అన్నారు. వేల మంది పోటీ పడితే మీ 23 మంది ఉద్యోగాలు సాధించారు. మా శాఖలో ఇది కొత్త తరం అని చెప్పారు. ఉన్నత విద్యావంతులైన మీరు మా శాఖలో చేరటం అభినందనీయం అన్నారు. చిన్నారులు, గర్భిణీలు బాలింతలకు సేవ చేసే అదృష్టం మీకు దక్కిందని.. శిశువులు మహిళల సంరక్షణతో పాటు దత్తత ప్రక్రియ, మహిళా సాధికారత వంటి అంశాలను నిర్వర్తించాల్సి ఉంటుందని సూచించారు.అంగన్ వాడీ సేవలు పేద ప్రజలకు ఎంతో అవసరం అని లబ్ధిదారుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించే బాధ్యత మీదేనన్నారు. అంగన్ వాడీలకు 57 రకాల ఆట వస్తువులు ఇచ్చామని, వారంలో రెండు రోజులు ఎగ్ బిర్యాని పెడుతున్నామని చెప్పారు. పోషకార లోపాన్ని తగ్గించేందుకు పాలు గుడ్లు క్రమం తప్పకుండా సరఫరాతో పాటు చిన్నారులకు యూనిఫామ్స్ కూడా ఇస్తున్నామన్నారు. అంగన్ వాడీలలో ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సేవలను లబ్ధిదారులకు అందజేయాల్సిన బాధ్యత మీదేనని అందువల్ల మీరు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా ఫీల్డ్ విజిట్ చేయాలని సూచించారు. అంగన్ వాడీ సేవలు మెరుగుదలకు మీరు సలహాలు సూచనలు ఇవ్వవచ్చని తెలిపారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వార్నింగ్

**హైదరాబాద్ ,ఫ్లాష్ ఇండియా :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మ తిస్తిమితం కోల్పోయి ఏం మాట్లాడుతున్నాడో అర్థంకాక నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నాడని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ అన్నారు. శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన అవసరం ఉందన్నారు. హుజురాబాద్ ప్రజలు అసహ్యించుకునే విధంగా కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు చేసిన పనులన్నీ మిగితావాళ్లు కూడా అలానే పనిచేస్తార ని కౌశిక్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు.కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడినట్టు కౌశిక్ రెడ్డే సాక్ష్యం అన్నారు. బీఆర్ఎస్ లో ఈటల చేరుతారనే భయంతో కేసీఆర్ కుటుంబం వద్ద పేరు సంపాదించుకునేందుకే కౌశిక్ రెడ్డి అలా మాట్లాడుతున్నార ని విమ ర్శించారు. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఇవ్వాల్సిన సంక్షేమ పథకాల చెక్కులు కూడా కౌశిక్ రెడ్డి ఇవ్వక పోవ డంతో ఎక్స్పైరీ డేట్ అయిపోయని అన్నారు. రేవంత్ రెడ్డి గురించి మాట్లాడితే బీఆర్ఎస్ నేతలు పైకి ఎత్తుకుంటారని కౌశిక్ రెడ్డి అనుకుంటున్నాడ ని, కానీ ఇలానే ప్రవర్తిస్తే మీ బతుకు కుక్కలు చింపిన ఇస్తరి అవుతుందని మండిపడ్డారు. కౌశిక్ రెడ్డి ముఖ్య మంత్రిపై ఆరోపణలు చేస్తే గుడ్డులు ఊడ దీసి కొట్టేప రిస్థితి వ స్తుందంటూ ఘాటు వ్యాఖ్య లు చేశారు.

# శ్రీధర్ బాబుతో ఎస్తోనియా రాయబారి భేటీ

**హైదరాబాద్ ,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో ఎస్తోనియా రాయబారి మ్యారిమే లూప్ భేటీ అయ్యారు. మ్యారిమే లూప్ తోపాటు ఎస్తోనియాకు చెందిన ఉన్నత స్థాయి వాణిజ్య బృందంతో మంత్రి శ్రీధర్ బాబు హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఈ-గవర్నెన్స్, డిజిటల్ హెల్త్ రికార్డులు, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), రోబోటిక్స్ మరియు ఇతర రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడంపై చర్చలు జరిగాయి. ఎస్తోనియా ప్రపంచంలోనే ఈ-గవర్నెన్స్, హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్ లో అద్భుత ప్రగతి సాధించిన దేశంగా గుర్తింపు పొందిందని శ్రీధర్ బాబు ప్రశంసించారు.తెలంగాణలో హెల్త్ డేటా డిజిటలైజేషన్ లో ఇంకా ప్రారంభ దశలో ఉందని, ఎస్తోనియా యొక్క సాంకేతిక నైపుణ్యం, అనుభవాన్ని ఉపయోగించి ఈ రంగంలో పురోగతిని వేగవంతం చేసేందుకు సహాయం కావాలని కోరారు. సైబర్ సెక్యూరిటీ, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రీమియం లిక్కర్ తయారీ వంటి రంగాల్లో కూడా రెండు దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించాలని మంత్రి ప్రతిపాదించారు. సెప్టెంబర్ లో ఎస్తోనియాను సందర్శించాలని రాయబారి మ్యారిమే లూప్ ఆహ్వానించగా, శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు.

# మోదీ ప్రభుత్వం కుట్రతోనే జనగణనను ఆపేసింది

**ఢిల్లీ :** దేశవ్యాప్తంగా జనగణనతోపాటు కులగణను చేపట్టాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. జనగణనతోనే దేశం ఎక్స్ రే, స్కానింగ్ రిపోర్టు తెలుస్తుంది..సరైన డేటా ఉన్నప్పుడే ఎవరి ప్రాతినధ్యం ఎంతనేది తెలుస్తుందన్నారు. దేశంలో కుల, మత రాజకీయాలు పెరిగాయ్.. మోదీ ప్రజల ప్రభుత్వం ప్రజల మధ్య విద్వేషాలు పెంచుతోంది..కుట్ర పూరితంగానే మోదీ ప్రభుత్వం జనగణన ఆపేసిందని రాహుల్ విమర్శించారు. తెలంగాణలో కులగణన దేశానికే రోల్ మోడల్ అన్నారు రాహుల్. కాంగ్రెస్ హయాంలో తెలంగాణలో కులగణన విజయవంతంగా నిర్వహించాం.. కులగణన డేటా దేశంలో కేవలం తెలంగాణ సర్కార్ దగ్గర మాత్రమే ఉంది.. తెలంగాణలో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీల డేటా ఉంది.. సరైన డేటా ఉన్నప్పుడే ఏదైనా చేయగలమన్నారు రాహుల్ గాంధీ. దళిత, గిరిజనులు అభివృద్ధి చెందొద్దని కుట్ర జరుగుతోందన్నారు రాహుల్ గాంధీ. దళిత, గిరిజనుల నిధులను కేంద్రం దారి మళ్లిస్తోందని ఆరోపించారు. దళిత గిరిజనులను అంటరాని వారిగా చూస్తున్నారు..ఇంగ్లీషును దళిత, గిరిజన విద్యార్థులకు దూరం చేసే కుట్ర జరుగుతోందన్నారు. దళిత గిరిజనుల సంపదను అదానీ , అంబానీలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని అన్నారు రాహుల్ గాంధీ.ఓబీసీ చరిత్రను RSS, BJP అణచివేస్తుందన్నారు రాహుల్ గాంధీ. కేంద్ర బడ్జెట్ లోనూ ఓబీసీ, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయమే జరుగుతోందన్నారు రాహుల్ గాంధీ. దళిత ఓబీసీలకు రిజర్వేషన్లలోనూ న్యాయం జరగడం లేదు..దేశంలో ఏ సంస్థలోనూ బడుగు బలహీన వర్గాలకు సరైన ప్రాతినిధ్యం లేదన్నారు.

**'అప్పటివరకు విశ్రమించను'..**

కులగణనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో న్యాయ్ సమ్మేళన్ నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాహుల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కులగణన చేయకపోవడం చాలా తప్పు అని అన్నారు. ఆ తప్పును ఇప్పుడు తాము సరిదిద్దుతున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కులగణన చేసే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. తెలంగాణలో నిర్వహించిన కులగణన దేశానికి రోల్ మోడల్ అన్నారు. ఇక దేశ వ్యాప్తంగా కులగణన నిర్వహించే వరకు తాము విశ్రమించబోమని చెప్పారు.ఇది నా శపథం అని రాహుల్ గాంధీ సంచలన ప్రకటన చేశారు. కావాలంటే.. ప్రియాంక గాంధీని అడగండి అని అన్నారు. దేశంలో ప్రతీ ఒక్కరికీ కలలు సాకారం చేసుకునే హక్కు ఉందని అన్నారు. రైతు కుమారుడు వ్యాపార వేత్త కావచ్చు.. కానీ.. అవకాశాలను అందిపుచ్చుకునే సామర్థ్యం ఉండాలని అన్నారు. తమ శక్తిని తెలుసుకోకపోవడమే కొందరి సమస్య అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశంలో దళితుల చరిత్రను అర్థం అంబేద్కర్ అర్థం చేసుకున్నారు.. సమస్యను క్షుణ్ణంగా అర్థం చేసుకున్నారు. ఆ దిశగా ప్రయత్నం చేసి.. దళితుల తలరాతలు మార్చారని కొనియాడారు. మరోవైపు.. భారత దేశ ఉత్పాదక శక్తికి ఓబీసీలు ప్రతీకలు అని అన్నారు.

**ప్రధాని మోడీకి అంత సీను లేదు, మీడియా అతిగా చూపించింది..**

లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్రమోడీని ఉద్దేశిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని తల్కటోరా స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ భగీదారీ బాయి సమ్మేళన్ లో మాట్లాడుతూ..ప్రధాని మోడీకి చేసేదంతా ''షో''నే అని, ఆయకు సరైన విషయం లేదని అన్నారు. ఆయన ఒక పెద్ద ప్రదర్శన, ఆయనకు చాలా ప్రాముఖ్యత ఇచ్చారని కామెంట్స్ చేశారు.ప్రధాని మోడీని రెండు మూడు సార్లు కలిసిన తర్వాత, ఆయనతో ఒకే గదిలో కూర్చున్న తర్వాత, ప్రధాని మోడీ ఎప్పుడూ ''పెద్ద సమస్య'' కాదని తాను భావించానని, ఆయనకు దమ్ము లేదని రాహుల్ గాంధీ అన్నారు. ప్రధాని మోడీ వేవ్ లేదని, మీడియా ఆయన అంచనాలను అతి చేసి చూపించిందని ఆరోపించారు.భారతదేశంలో అధికార వ్యవస్థలో అణగారిన వర్గాలకు ప్రాతినిధ్యం తక్కువగా ఉందని కాంగ్రెస్ ఎంపీ అన్నారు. దళితులు, వెనకబడిన తరగతులు, గిరిజనులు, మైనారిటీలు దేశ జనాభాలో 90 శాతం ఉన్నారు, కానీ బడ్జెట్ రూపొందించిన తర్వాత హల్వా పంపిణీ చేస్తున్నప్పుడు, ఈ 90 శాతం మందికి ప్రాతినిధ్యం వహించే వారు ఎవరూ లేరని అన్నారు.2004లో యూపీఏ-1 అధికారంలోకి వచ్చిన తర్వాత, తాను ఓబీసీలను అప్పుడే కలిసి ఉండాల్సిందని విచారం వ్యక్తం చేశారు. మీ చరిత్ర గురించి, సమస్యల గురించి అప్పుడే నాకు తెలిసి ఉంటే కుల గణన నిర్వహించే వాడినని అన్నారు. తాము చేసిన తప్పును సరిదిద్దుకుంటామని అన్నారు.

# వారికి బీసీలపై ప్రేమ ఉండే అవకాశమే లేదు



**హైదరాబాద్ ,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల విష యంలో కేంద్రం మోసం చేస్తే ఊరుకునేది లేద ని మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు. ఒక బీసీ మంత్రిగా.. బీసీ బిడ్డగా.. ఈ విషయంలో కపట వైఖ రిని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అవలంభిస్తే.. తాము ప్రజల్లో ఎండగడతామని మంత్రి సురేఖ వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మంత్రులు పొన్నం ప్రభాక ర్ , వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్ లతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లును తాము అసెంబ్లీలో ప్రవేశ పెట్టి.. కేంద్రానికి పంపిస్తే.. బీజేపీ దాన్ని ఆపిందని.. ఇది సరైంది కాదన్నారు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి దగ్గర ఉందని చెప్పారు.అయితే, దాన్ని ఒప్పుకుంటారా? లేదో రాష్ట్ర ప్రజ ల కు బీజేపీ, కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాల ని సురేఖ డిమాండ్ చేశారు. బీసీలను మోసం చేసే కార్యక్రమాలు చేయొద్దని బీజేపీని ఆమె హెచ్చరించారు. కాగా, తమ సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతవర్గానికి చెందిన నాయ కుడైనా.. ఆయా వర్గాలను ఒప్పించి బీసీ హక్కులను కాపాడేందుకు చర్యలు తీసుకున్నట్టు వివరించారు. ఈ దేశంలో దళితులు, గిరిజనుల కు రిజర్వేషన్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలోని కూడా తాము ముస్లింల కు రిజర్వేష న్ ఇచ్చామని గుర్తుచేశారు. ఇప్పుడు బీసీల కు రిజర్వేషన్లు ఇస్తున్నది కూడా మేమే అని మంత్రి సురేఖ వివ రించారు.సమాజంలో వెనకబడిన వర్గాలు, నిమ్నవర్గాలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందని చెప్పారు. నిన్న(గురువారం) దేశ రాజధాని ఢిల్లీకి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు, బీసీ మంత్రులతో పాటు నిపుణుల కమిటీ.. ఖర్గే, రాహుల్ గాంధీలతో భేటీ జరిగిందని గుర్తుచేశారు. ఈ భేటీలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన పై కాంగ్రెస్ అగ్రనాయకత్వం పూర్తి సంతృప్తిని వ్యక్తం చేసినట్టు వివరించారు. ఇక , బీఆర్ఎస్ బీసీ కులగణన లో అసలే పాల్గొన లేదని.. వారికి బీసీల పై ప్రేమ ఉండే అవకాశం లేదని మంత్రి విమర్శించారు. ఇప్పటికైనా బీసీల పై బీజేపీ, బీఆర్ఎస్ ద్వంద వైఖరి వీడాల ని.. సామాజిక న్యాయం కోసం కృషి చేయాల ని ఆ రెండు పార్టీల నేత ల కు సూచించారు.

**'చాలా థాంక్స్ రేవంతన్నా'.. మంత్రి సురేఖ హర్షం**

వ రంగల్ మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణ పనులకు అవ స ర మైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయ డంపై మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు చెప్పారు. రూ.205 కోట్ల నిధులు విడుదల చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేస్తున్న విష యం తెలిసిందే. మామునూరు విమానాశ్రయం నిర్మాణానికి భూములిస్తున్న రైతుల కు రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రూ.కోటి 20 లక్షలు ఇచ్చేందుకు నిర్ణయించిన ట్టు వివరించారు. అలాగే ప్లాట్లకు, ఇళ్లకు సైతం న్యాయమైన పరిహారం చెల్లించేందుకు ప్రతిపాదించారు.గత నెల రోజులుగా భూ సేకరణ ప్రక్రియ ను వేగ వంతంగా ముందుకు తీసుకెళ్లడంలో తాము జిల్లా ఇంఛార్జ్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేంద ర్ రెడ్డి, జిల్లాకి చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్న తాధికారులు కృషి చేస్తున్న ట్టు వివరించారు. కేరళలోని కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయం మాదిరిగా మామునూరు ఉండాలని ప్రణాళికలు రచిస్తున్నట్టు వివరించారు. సుమారు 1,000 ఎకరాల్లో నిర్మించనున్న ట్టు చెప్పారు. ఎయిర్ పోర్టు పూర్త యితే, మామునూరు విమానాశ్రయం ప్రారంభమైతే చుట్టుపక్కల ప్రాంతాలే కాకుండా సిద్దిపేట జిల్లా కేంద్రం నుంచి అక్కడికి వెళ్లే రహదారుల వెంట అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనేక పరిశ్రమలు వస్తాయని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి సురేఖ ధీమా వ్య క్తం చేశారు. జిల్లాలో కూడా పర్యాటకం అభివృద్ధి చెందుతుందన్నారు.

# పీజీఈసెట్, లాసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్

**హైదరాబాద్ ,ఫ్లాష్ ఇండియా :** 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ ప్రవేశాలకు నిర్వహించే పీజీఈసెట్ , లా కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి లాసెట్ అడ్మిషన్లకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్ ను ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొ. వి.బాలకృష్ణ నేతృత్వంలో పీజీఈసెట్, లాసెట్ అడ్మిషన్ కమిటీ ఇవాళ సమావేశమైంది. ఈ సందర్భంగా రెండు సెట్లకు సంబంధించి షెడ్యూల్ ను విడుదల చేశారు. ఈ నెల 26న పీజీఈసెట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆగస్టు 1 నుంచి 9 వరకు ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ అవకాశం ఉంటుంది. ఆగస్టు 12,12 తేదీలలో పీజీ ఈ సెట్ మొదటి విడత వెబ్ ఆప్షన్లు అవకాశం ఉండగా ఆగస్టు 16న పీజీఈ సెట్ సీట్ సీట్లు కేటాయించనున్నారు. ఆగస్టు 18 నుంచి 21 వరకు కాలేజీలల్లో విద్యార్థులు రిపోర్టు చేయాలని అధికారులు సూచించారు.లాసెట్-2025 కు సంబంధించి ఈ నెల 26న లా సెట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆగస్టు 4 నుంచి 14 వరకు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్లు, ఆగస్టు 16, 17 తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఆగస్టు 22న సీట్ల కేటాయిపు, ఆగస్టు 22 నుంచి 25 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ కు అవకాశం కల్పించారు. ఇక పీజీ లాసెట్ అడ్మిషన్ల కోసం ఈ నెల 26న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 1 వరకు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్లు, సెప్టెంబర్ 3,4 తేదీల్లో వెబ్ ఆప్షన్లు, సెప్టెంబర్ 8న సీట్లు కేటాయించనున్నారు. సెప్టెంబర్ 9 నుంచి 13 వరతకు సెల్ఫ్ రిపోర్టింగ్ కు అవకాశం కల్పించారు.

# రాజ్యసభ ఎంపీగా కమల్ హాసన్ ప్రమాణస్వీకారం

- **రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం చేసిన కమల్‌హాసన్**
- **తమిళంలో ప్రమాణం చేసిన సీనియర్ నటుడు**
- **అభినందించిన సహచర ఎంపీలు**



**తమిళనాడు :** రాజ్యసభ ఎంపీగా నటుడు, మక్కల్ నీది మయ్యం అధినేత కమల్ హాసన్ ప్రమాణస్వీకారం చేశారు. కమల్ తమిళంలో ప్రమాణస్వీకారం చేశారు. కమల్ తో పాటు తమిళనాడు నుండి మరో ఐదుగురు డీఎంకే నుండి పి.విల్సన్, సల్మా, ఎస్.ఆర్ శివలింగంతో పాటు మరికొంత మంది ప్రమాణస్వీకారం చేశారు. డీఎంకే కూటమి మద్దతుతో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో వీరంతా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఇదిలా ఉంటే క మల్ హాసన్ 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించిన తరవాత 2021లో తమిళనాడులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ప్రకటించారు. డీఎంకే సైతం కమల్ మద్దతు ప్రక టించారు. ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రాగా డీఎంకే ప్రభుత్వం ఏర్పడింది. డీఎంకేలో 134 మంది ఎమ్మెల్యేలు ఉండ గా, నాలుగు రాజ్యసభస్థానాలు ఆ పార్టీకే దక్కాయి. దీంతో రాజ్యసభ ఎన్నిక ల్లో కమల్ పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు కూటమి ఒప్పుకుంది. ఈ నేపథ్యంలోనే కమల్ హాసన్ రాజ్యసభకు ఎన్నికయ్యారు.

# బీజేపీ నీరుగార్చే ప్రయత్నం చేస్తుంది..

- **తెలంగాణలో జరిగిన కులగణనపై దేశంలో చర్చ జరుగుతుంది..**
- **బీసీల వ్యతిరేక పార్టీ బీజేపీ.. అభ్యంతరాలను అసెంబ్లీలో లేవనెత్తాల్సింది..**
- **తెలంగాణలో బీజేపీ బ్రతకడానికి ఎంఐఎం జపం చేస్తుంది: మంత్రి పొన్నం ప్రభాకర్**




**ఢిల్లీ :** ఢిల్లీలో అఖిల భారత నాయకత్వంతో కీలక సమావేశాలు జరిగాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిన్న ఖర్గే నివాసంలో తెలంగాణలో కులగణన, బీసీ రిజర్వేషన్లపై చర్చ జరిగింది.. భారత్ జోడో యాత్రలో అసమానతలు గమనించి కులగణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.. కేంద్రంలో అధికారంలోకి రాకపోయినా.. తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కుల గణన చేసింది అన్నారు. 56 ప్రశ్నలతో.. 150 ఇండ్లను ఒక బ్లాక్ గా చేసి, శాస్త్రీయ బద్దంగా కులగణన చేశాం.. సర్వేలో మూడున్నర కోట్ల ప్రజలు స్వచ్ఛందంగా తమ సమాచారం ఇచ్చారు.. బీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును గవర్నర్ కు పంపించాం.. రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉంది.. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కాంగ్రెస్ ఆలోచిస్తుంది.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతో పాటు కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చాం.. తెలంగాణ భవిష్యత్ నిర్మాణానికి అద్భుతమైన సర్వేను సిద్ధం చేశారనీ అగ్రనాయకులు చెప్పారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.ఇక, బీజేపీ అభ్యంతరాలు చెప్పాలనుకుంటే అసెంబ్లీలోనే లేవనెత్తాల్సింది.. ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంటే బీజేపీ నేతలు భయపడుతున్నారని మంత్రి పొన్నం ఎద్దేవా చేశారు. కిషన్ రెడ్డి జాగ్రత్త.. ప్రతిపక్ష నాయకుడిగా బీజేపీ బీసీకి అవకాశం ఇవ్వలేదు.. బండి సంజయ్ ను తొలగించి.. కిషన్ రెడ్డి ప్రెసిడెంట్ అయ్యారు.. తెలంగాణలో కమలం పార్టీ గెలిచే అవకాశం లేదు.. బీఆర్ఎస్ తో కుమ్మక్కై రాష్ట్రంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.. ముస్లింల రిజర్వేషన్లు గురించి బీజేపీ మాట్లాడుతుంది.. ముందు మీరు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లీం రిజర్వేషన్లు తొలగించండి అని సవాల్ విసిరారు. బీజేపీ బీసీ రిజర్వేషన్లను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రారంభమయ్యే రిజర్వేషన్లు.. చట్ట సభల వరకు పోతాయన్నారు. బీజేపీ బీసీలకు వ్యతిరేకం.. వారిపై తిరుగుబాటు తప్పదు.. తెలంగాణలో బీజేపీ బ్రతకడానికి ఎంఐఎం జపం చేస్తుంది.. ఎంఐఎం, బీజేపీ జపం చేస్తుందని పొన్న ప్రభాకర్ విమర్శించారు.

ఫ్లాష్ ఇండియా దినపత్రిక బుక్ చేసుకోవాలి అనుకుంటున్నారా లేదా మీ వ్యాపార ప్రకటనల కోసం మమ్మల్ని సంప్రదించండి 7730032999 flashindiadaily@gmail.com

# మీరు చెప్పేదే నిజమైతే డేటా బయటపెట్టండి

**హైదరాబాద్ ,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, కులగణన సర్వేకు సంబంధిం ప్రభుత్వం వద్ద 88 కోట్ల పేజీల డేటా ఉందని ఈ సర్వే ఆధారాలపై ఎవరనైనా సవాల్ చేస్తే అందుకు తగిన ఆధారాలు ప్రభుత్వం వద్ద పక్కాగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన చాలెంజ్ కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కౌంటర్ ఇచ్చారు. ఈ సర్వేపై నిన్న కాంగ్రెస్ ఎంపీలకు ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా సీఎం చేసిన వ్యాఖ్యలపై కవిత ఇవాళ ఎక్స్ వేదికగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవుంత్ రెడ్డి పచ్చి అబద్దాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో నిర్వహించి సర్వే ప్రభుత్వం చెబుతున్నట్లుగా సమాజం యొక్క ఎక్స్ రేనో, సిటీ స్కానో కాదాని ఇది కాంగ్రెస్ చేస్తున్న అత్యుత్తమ కుట్ర అని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడనమేనని ఆరోపించారు.ప్రభుత్వ డేటా సేకరణ ప్రక్రియ పారదర్శకంగా లేదని అనేక వ్యత్యాలాలు కలిగి ఉందన్నారు. తెలంగాణలో ఓబీసీలు (ముస్లింలు లేకుండా) 2014 క్యాస్ట్ డేటా ప్రకారం 52 శాతం ఉండే 2024 లో అది 46 శాతానికి ఎలా తగ్గిందని ప్రశ్నించారు. తాను ప్రస్తావిస్తున్నది ఒక వ్యత్యాసం మాత్రమేనని ఇలాంటి వైరుధ్యాలు ఇంకా చాలా ఉన్నాయన్నారు. మీరు చెబుతున్న 'రారే' డేటా నిజమైతే గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామాల వారీగా కులాల వారీ డేటాను ప్రదర్శించాలని రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీకి చాలెంజ్ చేశారు. దాంతో నీళ్లకు నీళ్లు పాలకు పాలు తేలిపోతాయన్నారు.

**రైతులు అవస్థలు పడుతున్నా పట్టింపు లేదా..**

రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో పంట సాగు కోసం రైతులు యూరియా కొనుగోళ్లకు ఎగబడుతున్నారు. తెల్లవారింది మొదలు ప్రాథమిక వ్యయసాయ సహకార పరపతి సంఘాల వద్ద క్యూ లైన్లలో తమ పాదరక్షలు పెట్టి తమ వంతు కోసం కళ్లు కాయలకు కాసేలా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో యూరియా కోసం అన్నదాతలు పడుతున్న కష్టాలపై తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'X' వేదికగా ఫైర్ అయ్యారు.వానాకాలం పంట సీజన్ ఆరంభం నుంచే రైతులు అవస్థలు పడుతున్నా.. ప్రభుత్వానికి పట్టింపు లేదా అని ప్రశ్నించారు. పంట సీజన్ మొదలై నెలన్నర తర్వాత వ్యవసాయ శాఖపై సమీక్ష చేసిన సీఎం దేశంలోనే రేవంత్ రెడ్డి ఒక్కరేనేమోనని ఎద్దేవా చేశారు. నేటి వరకు రైతుల కష్టాలు తీరలేదని.. నిత్యం యూరియా కోసం అగచాట్లు తప్పడం లేదని ఆక్షేపించారు. పంట సీజన్‌కు ముందే ప్రభుత్వం అప్రమత్తమై ఉంటే ఇవాళ అన్నదాతలు ఇలా క్యూ లైన్లలో అవస్థలు పడాల్సిన అవసరం ఉండేది కాదుగా అని ఫైర్ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి కేంద్ర సర్కార్ నిర్లప్తత తోడు కావడంతో మన రైతులు పొలం పనులు వదిలేసి యూరియా కోసం పరుగులు తీస్తున్నారని ధ్వజమెత్తారు. యూరియా కోసం కేంద్రాన్ని బెదిరించడం కాదు.. రాష్ట్రానికి రావాల్సిన కోటా కోసం కొట్లాడి అయినా రైతుల కష్టాలు తీర్చాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# మీ నాయకుడు ఏ సామాజిక వర్గమో తెలుసుకోండి..!

**హైదరాబాద్ మెట్రో ఫేస్- 2 గురించి సీఎం అబద్ధాలు చెబుతున్నారు..**
**మెట్రోపై సీఎంకి అవగాహన లేదు.. మెట్రో గురించి ప్రభుత్వం మరింత సమాచారం ఇవ్వాలి..**
**బండి సంజయ్- ఈటల రాజేందర్ విషయంలో అధిష్టానందే తుది నిర్ణయం: కిషన్ రెడ్డి**



**ఢిల్లీ :** బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ రాజకీయాల్లో వేడి రాజుకుంటున్న తరుణంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీని బీసీలకు అన్యాయం చేస్తున్న పార్టీగా ఆయన విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీపై చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సవాల్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో రెండో అత్యధిక కాలం పాటు ప్రధానిగా పనిచేస్తున్న ఘనత సాధించారని పేర్కొంటూ, ఆయనకు తెలంగాణ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు. అయితే మోదీని "కన్వర్టెడ్ బీసీ" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం అసహనాన్ని కలిగించిందన్నారు. మీ నాయకుడు ఏ సామాజిక వర్గానికి చెందినవారో మీరు ముందుగా చెప్పాలి అంటూ కాంగ్రెస్ నేతలను ప్రశ్నించారు.ఇంకా మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానిస్తూ.. తెలంగాణలో బీసీ డిక్లరేషన్ పేరుతో 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ, ఇప్పుడు 32% మాత్రమే ప్రకటించారు. ఇది బీసీలకు చేసే మోసం. రాష్ట్రంలో GHMC ఎన్నికల్లో బీసీ పేరుతో రిజర్వేషన్లు పెంచి.. లబ్ధి బీసీయేతరులకు చేకూరేలా చేశారని ఆయన ఆరోపించారు. ఒకవైపు ముస్లింలకు 10% రిజర్వేషన్లు ఇస్తూ, బీసీలకు న్యాయం చేస్తున్నట్టు నటించడం దుర్మార్గం. 4% ముస్లిం రిజర్వేషన్లను కోర్టు రాజ్యాంగ విరుద్ధంగా పేర్కొన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు సుప్రీం కోర్టులో స్టే తెచ్చుకొని కొనసాగించాయి. ఇప్పుడు అదే రిజర్వేషన్ ను 10% కు పెంచి బీసీలకు నష్టం కలిగిస్తున్నారని పేర్కొన్నారు.అంతేకాకుండా బీజేపీ ప్రభుత్వం బీసీ కమిషన్ ను చట్టబద్ధం చేసిందని తెలిపారు. ఎంపీల్లో ఎక్కువ మంది బీసీలు బీజేపీ నుంచే ఉన్నారని అన్నారు. 'మోదీ కులాన్ని మండల్ కమిషన్ ఆధారంగా బీసీల్లో చేర్చారు. విశ్వబ్రాహ్మణుల వంటి వందల కులాలు దశలవారీగా బీసీ జాబితాలో చేర్చబడ్డాయి. ఇప్పుడు మోదీని కన్వర్టెడ్ బీసీ అంటారా?' అంటూ కాంగ్రెస్ పై మండిపడ్డారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఏనాడు బీసీ నాయకుడిని ప్రధానిగా, ముఖ్యమంత్రిగా చేయలేదని మంది పడ్డారు. తెలంగాణలోనూ అదే పరిస్థితి అంటూ తెలుపుతూ.. బీసీ ముఖ్యమంత్రిని చేయలేకపోయి, బీసీలపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని అన్నారు.ఇకపోతే, మీ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఏ సామాజిక వర్గానికి చెందినవారో ఆయన ముందుగా చెప్పాలని కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం బీసీ నాయకులను విమర్శించడం తగదు. స్థానిక సంస్థల ఎన్నికలు పెరిగిన రిజర్వేషన్లతోనే జరగాలని బీజేపీ కోరుతుంది. ఇది రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధిలో ఉంటుంది. కానీ న్యాయస్థానాల తీర్పులను గౌరవించాల్సిన బాధ్యత అందరికీ ఉందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ నిరాశతో మాట్లాడుతున్నారు.. బీసీలపై కాంగ్రెస్ నాటకాలపై ప్రజలు గమనిస్తున్నారని.. త్వరలోనే కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలన్నీ ఓడిపోతాయని అన్నారు. వెయ్యిమంది రేవంత్ లు, రాహుల్ లు వచ్చినా కాంగ్రెస్ గెలవదు.. ప్రజలు కాంగ్రెస్ ను తిరస్కరించారని, కాంగ్రెస్ అడ్రస్ లేకుండా పోతోందని ఆయన వ్యాఖ్యానించారు.

**మెట్రోపై రాష్ట్ర ప్రభుత్వానికి అవగాహన లేదు..**

హైదరాబాద్ మెట్రో ఫేస్- 2 గురించి తెలంగాణ ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ మధ్యనే డిపీఆర్ కేంద్రానికి వచ్చింది.. మెట్రోపై అవగాహన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతుంది.. మెట్రో గురించి కాంగ్రెస్ సర్కార్ ఇంకా సమాచారం ఇవ్వాల్సి ఉంది.. సీఎంకి మెట్రో గురించి అవగాహన లేదు.. మెట్రో లైన్ల నిర్వాహణ ఎవరు చేస్తారు.. నష్టాలు ఎవరు భరిస్తారు.. గతంలో ఇచ్చిన సంస్థకు రెండో దశ నిర్మాణ నిర్వాహణ ఇస్తారా.. కొత్త సంస్థ వస్తే వాటితో సమన్వయం ఒప్పందం అంశాలు కేంద్రానికి తెలియజేయాల్సి ఉంటుందన్నారు. మెట్రో విషయంలో కేంద్రం రాష్ట్రానికి సహకారంతో పాటు నిధులను ఇస్తుంది.. మెట్రో విషయంలో కేంద్ర- రాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటుకు మోదీ సర్కార్ సిద్ధంగా ఉంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు.ఇక, నేను రాష్ట్ర అంశాలను అనేక సార్లు కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లాను అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వేసే పనికిరాని ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను అని తేల్చి చెప్పారు. కేసీఆర్ ను కాపాడాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు.. కాంగ్రెస్- బీఆర్ఎస్ పార్టీల మధ్య అవగాహన కుదిరింది.. ఇక, బండి సంజయ్- ఈటల రాజేందర్ విషయంలో బీజేపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది అని కిషన్ రెడ్డి తెలిపారు.

# జనగణన తర్వాతే అసెంబ్లీ సీట్ల పెంపు..



**ఢిల్లీ :** తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపుపై సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. డీలిమిటేషన్ పై ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు ధర్మాసనం తిరస్కరించింది. న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ తీర్పును వెల్లడించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 ప్రకారం, దేశంలో తదుపరి జనాభా లెక్కలు (జనగణన) జరిగే 2026 తర్వాతే అసెంబ్లీ సీట్ల పెంపు (డీలిమిటేషన్) సాధ్యమని స్పష్టం చేసింది.ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి తన పిటిషన్ లో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం, తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజకవర్గాలను పెంచాలని కోరారు. ఇందులో భాగంగా తెలంగాణలో 119 నుంచి 153 సీట్లు, ఆంధ్రప్రదేశ్ లో 175 నుంచి 225 సీట్లు పెంపు జరగాలని ఆయన అభ్యర్థించారు. అయితే సుప్రీంకోర్టు దీనిపై విభిన్నంగా స్పందించింది. పిటిషన్ ను తిరస్కరించిన ధర్మాసనం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 ప్రకారం మాత్రమే డీలిమిటేషన్ ప్రక్రియ జరగాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పింది. కాబట్టి, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్నిర్వచనం (డీలిమిటేషన్) 2026 జనగణన తరువాత మాత్రమే సాధ్యమవుతుంది. అప్పటి వరకు ఆ అంశంపై ఎటువంటి చర్యలు తీసుకునే అవకాశమేమీ లేదని స్పష్టం చేసింది.

# బ్యాగులు మోసి రాజకీయాల్లో పైకి రాలేదు..



**హైదరాబాద్ ,ఫ్లాష్ ఇండియా :** బీసీ రిజర్వేషన్ల అంశం, సోనియా లేఖపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ భవన్ లో ఎమ్మెల్యే పట్నం వివేకానంద, బీఆర్ఎస్ నేత క్యామ్ మల్లేశ్ బుధవారం నిర్వహించిన ప్రెస్ మీట్లో రేవంత్ వ్యాఖ్యలను ఘాటుగా తప్పుబట్టారు. ఈ సమావేశంలో భాగంగా.. ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సోనియా గాంధీ రాసిన లేఖను తనకు ఆస్కార్ లాంటిదని రేవంత్ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారన్నారు. అందులో ఆమె కేవలం పవర్ పాయింట్ సమావేశానికి తాను హాజరు కాలేనన్న అంశాన్ని మాత్రమే ప్రస్తావించిందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ గాంధీ కుటుంబానికి చిరునవ్వులు పండించే ప్రయత్నంలో ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కొత్త డ్రామాకు తెరలేపారని విమర్శించారు.సీఎం రేవంత్ అసత్యాలతో బీసీలకు 42% రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసి కూడా ప్రజలను మభ్యపెడుతున్నారు. ఆయన నటనకు ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే, లేకపోతే భాస్కర్ అవార్డు అయినా ఇవ్వొచ్చు అన్నారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆయన అన్నారు. సీఎం రేవంత్ లాగా బ్యాగులు మోసి రాజకీయాల్లో పైకి రాలేదని, ప్రజాసేవతోనే మేము రాజకీయాల్లోకి వచ్చాం అని అన్నారు.ఇక బీఆర్ఎస్ నేత క్యామ్ మల్లేశ్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అబద్ధాల ద్వారా అధికారంలోకి వచ్చారు. అటువంటి వారికి ఆస్కార్ అవార్డు ఇవ్వాలన్నారు. సీఎం రేవంత్ వ్యాఖ్యలు బీసీలను, సామాజిక గౌరవాన్ని అవమానించడమేనని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, చేపలు పట్టేవారిని మంత్రి చేశాను, బట్టలు ఉతికేవారిని ఎమ్మెల్యే చేశానన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ వ్యక్తిత్వంపై కాంగ్రెస్ నాయకులు దూషణలు చేస్తున్నారని మల్లేశ్ మండిపడ్డారు. కేటీఆర్ హీరోయిన్లకు ఫోన్ చేస్తుంటే, మీరు డోర్ దగ్గర కావలిచేస్తున్నారా..? అంటూ కౌంటర్ వేశారు. అలాగే పార్టీ మారిన నేతలపై కూడా మల్లేశ్ తీవ్రంగా స్పందిస్తూ.. అలాంటి పిచ్చికుక్కలను తొండలెక్కించి కొట్టాలి.. రేవంత్ కూడా భవిష్యత్తులో వారిపై వాత పెడతాడన్నారు.

# ఆస్కార్ అవార్డు కాదు భాస్కర్ అవార్డు ఇవ్వాలి..!

- **రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు కాదు భాస్కర్ అవార్డు ఇవ్వాలి..**
- **రాహుల్ గాంధీ తల్లితండ్రులది వేర్వేరు మతాలు.. ఆయనది ఏ కులం..**
- **బీజేపీలో ఉన్న రెడ్డి నేతలెవరూ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా లేరు: రామచందర్ రావు**



**హైదరాబాద్ ,ఫ్లాష్ ఇండియా :** మీడియాతో చిట్ చాట్ సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రంగా మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు కాదు, భాస్కర్ అవార్డు ఇవ్వాలి.. నోబెల్ ప్రైజ్ కాదు, గోబెల్స్ ప్రైజ్ ఇవ్వాలి అంటూ సెటైర్లు వేశారు. నరేంద్ర మోడీ సీఎం అయ్యే ముందు నుంచే బీసీ.. అప్పటి నుంచి ఎన్నో కులాలు బీసీల్లో కలిసిపోయినట్లు గుర్తు చేశారు. ఇక, రాహుల్ గాంధీ తల్లి తండ్రులు వేర్వేరు మతాలకు చెందినవారు, ఆయన కులం ఏంటి?" అని ప్రశ్నించారు. అయితే, పార్టీలో పోస్టుల కోసం ఒత్తిడి చేయొద్దు అన్నారు. మనం అందరం పార్టీ కార్యకర్తలమే, పదవులు వచ్చినవారు ఎక్కువ కాదు, రాని వారు తక్కువ కాదని వెల్లడించారు. వారం రోజుల్లో పార్టీ కొత్త కమిటీని ప్రకటిస్తుంది.. అందులో మొత్తం 20 మందిని నియమిస్తాం.. 33 శాతం మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని రామచందర్ రావు చెప్పుకొచ్చారు.ఇక, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇచ్చిన సూచనల మేరకు పార్టీ నేతలు ఎక్కువ టూర్లు చేయాలని, కార్యకర్తల్ని కలవాలని రామచందర్ రావు పేర్కొన్నారు. పార్టీ అంతర్గత సమస్యలు కుటుంబ సమస్యల వంటివే, వాటిని బయటకు తీసుకురావద్దు అన్నారు. అలాగే, దత్తాత్రేయని వైస్ ప్రెసిడెంట్ చేయమన్నట్టే, మేము కూడా పొన్నం ప్రభాకర్ ను లేదా మహేష్ గౌడ్ ను సీఎం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. బీజేపీ బీసీ పక్షపాతి.. బీసీలను పార్టీకి దూరం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు.. మేము 42 శాతం రిజర్వేషన్ కు సపోర్టు ఇస్తున్నాం.. అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు పెట్టి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కేంద్రంపై నెట్టవద్దని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు. బీజేపీలో ఉన్న రెడ్డి నేతలెవరూ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా లేరని, పార్టీ లీడర్ మహేశ్వర్ రెడ్డి కూడా ఈ విషయాన్ని తెలియజేశారని రామచందర్ రావు చెప్పారు.

# సీఎంలో అపరిచితుడు ఉన్నాడు..



**లింగంపేట,ఫ్లాష్ ఇండియా :** కామారెడ్డి జిల్లా లింగంపేటలో బీఆర్ ఎస్ పార్టీ ఘనంగా నిర్వహించిన ఆత్మగర్జన సభలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎంలో అపరిచితుడు ఉన్నాడు.. ఒక్కోసారి రెమో, రామ్ లా కనిపిస్తాడు అని చెప్పుకొచ్చాడు. ప్రజలకు నిజమైన ముఖాన్ని చూపకుండా నటిస్తున్నాడు అని మండిపడ్డారు. ఇక, రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులు ఇంకా అందలేదు.. కానీ, మూటలు ఢిల్లీకి వెళ్తున్నాయి.. రాహుల్ గాంధీ ఖాతాలో డబ్బులు పడుతున్నాయ్ అంటూ కేటీఆర్ ఆరోపించారు.ఇక, కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు ఇప్పుడు కాగితాలు ఇచ్చి నేనే ఉద్యోగాలు ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి చెబుతున్నారు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇది ప్రజలను మోసగించడమేనన్నారు. ప్రభుత్వాన్ని నడిపించే వాడు నిజంగా బాధ్యత గల నాయకుడు అయితే సంపద, ఆదాయం పుడుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. మీ ఓటే తూటా.. కాంగ్రెస్ బట్టలు విప్పాలి అన్నారు. అలాగే, గురుకులాల్లో విద్యార్థులకు విషం పెడుతున్నారు.. ఇప్పటి వరకు 100 మంది విద్యార్థులు చనిపోయారు అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రేవంత్ రెడ్డి గొంతులో వీరమల్లు ముల్లు దిగింది: దేశపతి శ్రీనివాస్**

సీఎం రేవంత్ రెడ్డి గొంతులో వీర ముల్లు దిగింది అంటూ ప్రముఖ రచయిత, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. సినిమా విడుదల సమయంలో టికెట్ ధరలను పెంచడానికి వీల్లేదని రేవంత్ రెడ్డి అన్నారని హరిహరవీరమల్లు అనగానే పెంచుకోవచ్చని ఎద్దేవా చేశారు. హరిహరవీరమల్లు అనగానే రేవంత్ రెడ్డి గొంతులో ముల్లు దిగిందని విమర్శించారు. పవన్ కల్యాణ్ అంటే టికెట్ ధరలు పెంచుకోవచ్చని అన్నారు. పవన్ కల్యాణ్, చంద్రబాబు, రేవంత్ రెడ్డి నుండి మోడీ వరకు ఒకటే బంధం ఉందని వ్యాఖ్యానించారు.తిరిగి తెలంగాణలో తెలుగుదేశం జెండా ఎగరవేయాలనేది వీళ్ల కుట్ర అని మండిపడ్డారు. కేసీఆర్ తెలంగాణలో తెలుగు దేశం లేకుండా చేశాడని, అందుకే కేసీఆర్ లేకుండా చేయాలనేదే వీళ్లు కుట్ర అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ దుర్మార్గంలో భాగంగానే బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెడుతున్నారని, నేటి వరకు 5వేల కేసులు పెట్టారని ఆరోపించారు. బనకచర్ల మీటింగ్ కి పోనెపోను అని రేవంత్ రెడ్డి అన్నాడని, అక్కనుండి చంద్రబాబు ఏం మాట్లాడుతున్నావు అనగానే తెల్లారేసరికి ఉరుక్కుంటూ పోయి సంతకం పెట్టి వచ్చాడని ఎద్దేవా చేశారు. పాలమూరులో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి లక్షలాది ఎకరాలకు నీళ్లు ఇచ్చి, తిరుగు వలసలు వచ్చేలాగా చేసి కేసీఆర్ అన్యాయం చేశాడు అంట.. చంద్రబాబు ఏమో న్యాయం చేసాడు అంట అని విమర్శించారు.


**'కేసీఆర్‌ను మళ్లీ తెచ్చుకోవాలి'.. కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు**

స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం కేటీఆర్ కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ మీడియాతో మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపించాలని అన్నారు. ప్రజా సంక్షేమం కావాలంటే కేసీఆర్‌ను మళ్లీ తెచ్చుకోవాలి.. ఈ విషయంపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ సాధ్యమైందని అన్నారు. ఎన్నికలకు ముందు అధికారమే లక్ష్యంగా అనేక హామీలు ఇచ్చారు.. అధికారంలోకి వచ్చాక అన్నీ విస్మరించారు.. ఇదే కాంగ్రెస్ నిజస్వరూపం అని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను అమలు చేయడం లేదని అన్నారు. రెండుసార్లు రైతుబంధు ఎగ్గొట్టారని విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే రైతుబంధు వేశారని అన్నారు. తెలంగాణ సంపద మొత్తం రాహుల్ గాంధీ ఖాతాలోకి వెళ్తోందని కేటీఆర్ ఆరోపించారు. సంచులు మోయడం సీఎం రేవంత్ రెడ్డికి కొత్త కాదని సీరియస్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని.. నిరుద్యోగులు, మహిళలు, విద్యార్థులు, రైతులు అందరూ తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు. అందరూ కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని కోరుకుంటున్నారని గుర్తుచేశారు. కేసీఆర్‌తోనే సంక్షేమం సాధ్యమని మరోసారి గుర్తుచేశారు.

**మా తలరాత రాసే శక్తి ప్రజలైన మీ చేతుల్లోనే ఉంది : కేటీఆర్**

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కు లింగంపేటలో పార్టీ శ్రేణులు,ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. లింగంపేట అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. రేవంత్ రెడ్డి సర్కార్ దళితులు, గిరిజనులు, రైతులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని కేటీఆర్ ధ్వజమెత్తారు.ముందాం సాయన్న కు జరిగిన అన్యాయం తెలంగాణ దళిత బిడ్డలందరికీ జరిగింది,అని కేటీఆర్ గళమెత్తారు. సాయన్నకు జరిగిన అన్యాయానికి తప్పకుండా బదులు తీర్చుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద సాయఅన్నను సత్కరించిన అనంతరం కేటీఆర్,దళిత వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించుదామని పిలుపునిచ్చారు.పిండి కొద్ది రొట్టె అన్నట్టు దళిత బంధు తెచ్చుకున్నాం,అని తమ ప్రభుత్వ హయాంలో దళితుల సంక్షేమానికి చేసిన కృషిని గుర్తు చేశారు. దళితుడు, గిరిజనుడు ఇల్లు కట్టుకుంటే ఆరు లక్షలు ఇస్తామన్నారు, వచ్చాయా?" అని కాంగ్రెస్ హామీని నిలదీశారు. మా తలరాత రాసే శక్తి ప్రజలైన మీ చేతుల్లోనే ఉంది, అంటూ ప్రజల మద్దతు కోరారు.కౌలు రైతులకు 15,000 రూపాయలు ఇస్తామని మాట తప్పిన రేవంత్ రెడ్డి సర్కార్‌ను కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. 50 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయాలని బ్యాంక్ అధికారులు చెప్పినా,అసెంబ్లీలో మాత్రం రైతుల అకౌంట్లలో వేసినట్లు వెల్లడించడం దగా అని ఆయన మండిపడ్డారు. "అన్ని పంటలకు బోనస్ ఇస్తానన్నాడు ఇచ్చాడా?" అంటూ రైతుల పక్షాన నిలబడ్డారు.కేటీఆర్,కేసీఆర్ రెండు ఉద్యోగాలు తీసేస్తే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు.ఇప్పటివరకు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఎన్ని ఇచ్చారు? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు.తీర్లైనా తెలంగాణను మళ్ళీ తెచ్చుకుందాం అంటూ ప్రజలకు పిలుపునిస్తూ,మరోసారి స్థానిక సంస్థల్లో సత్తా చాటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు.ఆత్మగౌరవ సభ అనంతరం ముందాం సాయన్న ఇంట్లో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజు బుద్దీన్, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్,కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్,మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి,ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, సుమిత్రానందన్, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిడ్డ కాకపోయినా.. సీఎం బీసీ బిల్ తీసుకువచ్చారు..!



**హైదరాబాద్ ,ఫ్లాష్ ఇండియా :** బీసీ రిజర్వేషన్ల బిల్లుపై తెలంగాణ రాజకీయాల్లో నువ్వా..నేనా.. అన్నట్లుగా మాటల యుద్ధం కొనసాగుతోంది. తాజాగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బీజేపీ నేత రఘునందన్ రావుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ బిల్లును వ్యతిరేకిస్తూ బీజేపీ నాయకులు మాట్లాడుతున్న తీరు దారుణమని ఆరోపించారు. బీసీలకు న్యాయం చేయాలన్న విషయంలో బీజేపీకి స్పష్టతే లేదు. బీసీ బిల్లుపై కేంద్రాన్ని ఒత్తిడి చేయాల్సిందని రఘునందన్ రావుపై విమర్శలు గుప్పించారు. కానీ, ఆయన అది చేయకుండా కాంగ్రెస్ పై విమర్శలు చేయడం దారుణమని.. బీసీ బిల్లు అమలవకూడదని ఆయన కోరుకుంటున్నాడని ఆది శ్రీనివాస్ అన్నారు.అలాగే.. బీజేపీ అగ్రకుల పార్టీ. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది. భవిష్యత్తులో అన్ని రంగాల్లో బీసీలకు సమాన అవకాశాలు కల్పిస్తాం అని ఆయన స్పష్టం చేశారు. మా పీసీసీ అధ్యక్షుడు బీసీ బిడ్డ.. మీ బీజేపీ అధ్యక్షుడు ఎవరు..? బీసీలకు అధ్యక్ష పదవి ఇవ్వమని అధిష్ఠానాన్ని ఎందుకు అడగరు..? అని రఘునందన్ రావును ప్రశ్నించారు. అంతేకాకుండా.. కాంగ్రెస్ పార్టీకి సామాజిక న్యాయం మాటలకే పరిమితం కాదని. మన్మోహన్ సింగ్ లాంటి నేతను రెండుసార్లు ప్రధానిగా చేసిన ఘనత మాదే అని అన్నారు. ఇలాంటివి బీజేపీకి సాధ్యం కాదని, బీసీ బిడ్డ కాకపోయినా మా సీఎం రేవంత్ రెడ్డి బీసీ బిల్లు తెచ్చారని అన్నారు. ఇది సామాజిక న్యాయం పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతకు నిదర్శనంఅంటూ కొనియాడారు.బీజేపీ కేంద్రంలో ఉండి బీసీ బిల్లును ఆమోదించకపోతే, రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాక బిల్లును ఆమోదిస్తామని ఆది శ్రీనివాస్ తెలిపారు. బీజేపీ మొసలి కన్నీళ్లు కారుస్తోందని.. బీసీల గురించి ఖచ్చితమైన ఆలోచన ఉంటే, ఇప్పటికీ కేంద్రం బీసీ బిల్లుకు ఆమోదం తెలిపేదని మండిపడ్డారు.

# సంపాదకీయం

## అధికారం మత్తు పోకనే సీఎంపై దుర్భాషలు

సూదికి బెజ్జ ముంద ని జ ల్లెడ వెక్కిరించిన ట్లుంది మాజీ మంత్రి కేటీఆర్ తీరు! బూతులు, రోత మాటల తో ఆయన నోరు నానాటికీ మురుగు కాల్వను మించిపోతోంది. అదేమని ఎవరైనా ప్రశ్నిస్తే 'ముఖ్య మంత్రికి దీటుగా స మాధానం' అంటూ గప్పాలు కొడుతున్నాడు. తెలంగాణ ప్రాంతంలో బూతుల కు, రోత మాటల కు ప్రాణం పోసిందే తన తండ్రి కేసీఆర్ అనే విష యం కేటీఆర్ గుర్తుంచు కోవాలి. ప త్రిక లు, ప్రతిపక్ష నేతలు, సొంత పార్టీ నేతలు, కార్యకర్తల తో పాటు ప్ర ధాన మంత్రినీ, కేంద్ర మంత్రుల ను సైతం నోటికొచ్చినట్లు మాట్లాడిన చ రిత్ర కేసీఆర్ ది. నిత్యం బొంకుల తో, ఊక దంపుడు ఉపన్యాసాల తో పదేళ్ల పాటు మభ్య పెట్టడం వల్లనే విసిగిన ప్రజలు కేసీఆర్ ను, బీఆర్ఎస్ ను పక్కన పెట్టారు. ప్రతిపక్షంలో పెట్టినా తీరు మారక పోబ ట్టే లోక్సభ ఎన్నిక ల్లో ఆ పార్టీకి గుండు సున్నా ఇచ్చారు. ఇంత చేసినా కేటీఆర్ తీరు మారడం లేదు. పైగా రేవంత్ రెడ్డి భాష బాగా లేదంటూ విమర్శలు గుప్పిస్తున్నాడు. తండ్రి హ యాంలో అంతులేని అధికారం చెలాయించిన కేటీఆర్ కు ఇంకా ఆ మత్తు దిగడం లేదు. ఆయ న బీఆర్ఎస్ అధ్య క్షుడు కాదు, ఆ పార్టీ శాసన సభా పక్ష నాయకుడు కాదు. ఒక ఎమ్మెల్యే మాత్రమే. కానీ ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిత్యం అడ్డ గోలు విమర్శలు చేస్తున్నాడు.అధికారం పోవడమే కేటీఆర్‌కు పీడకల అయితే, ఇంటి పోరు ఆయనను మరింత ఉక్కి రిబిక్కిరి చేస్తోంది. తండ్రి తనను ముఖ్యమంత్రిని చేస్తాడని కేటీఆర్ ఆశించాడు. యువరాజు మహా రాజుగా పట్టాభిషిక్తుడు అవుతాడంటూ కేటీఆర్ తొత్తులు కొందరు భజన ఆరంభించారు. కానీ కేటీఆర్ సమర్థతపై నమ్మకం లేని కేసీఆర్ ఆయనను దూరం పెట్టారు. పోనీ 2023 ఎన్నికల తర్వాతైనా తనకు పట్టం కడతారని భావిస్తే ప్రజా తీర్పు ఆయన ఆశలపై నీళ్లు చల్లింది. గొర్రెల కుంభకోణం, మద్యం కుంభకోణం, కాళేశ్వరం కమీషన్ల బాగోతం, ఫోన్ ట్యాపింగ్‌లతో విసిగిపోయిన తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించి వాతలు పెట్టారు. ప్రతిపక్షంలోకి వెళ్లిన తర్వాత కూడా ప్రజలు తమను ఎందుకు తిరస్కరించారో కేటీఆర్‌కు అర్థం కావడం లేదు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం నుంచే కేటీఆర్ విషం కక్కడం ప్రారంభించాడు. 2009లో తనతో పాటు ఎమ్మెల్యే అయిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడాన్ని కేటీఆర్ జీర్ణించుకోలేకపోయాడు. ఒక సామాన్యుడు, అదీ ఒక రైతుబిడ్డ, వెనుకబడిన పాలమూరు నుంచి వచ్చిన రేవంత్‌రెడ్డిని ప్రజలు తమ నాయకుడిగా ఎన్నుకోవడం కేటీఆర్ అహాన్ని దెబ్బతీసింది. నాటి నుంచే రేవంత్‌రె డ్డిపైన, ప్రజలపైన, వారి తీర్పుపైన నిప్పులు కక్కడం మొదలుపెట్టాడు. నానాటికీ దిగజారుడు విమర్శలతో మూసీని మించిన మురికి వ్యాఖ్యలు చేస్తున్నాడు. మూసీకి ఒకప్పుడు మంచి నీరు అందించిన చరిత్ర ఉంది. కానీ కేటీఆర్‌కు, ఆయన కుటుంబానికి ఏనాడూ మంచి మాటలు మాట్లాడిన గతం లేదు. కేటీఆర్ విమర్శల్లో నిజాయితీ లేదు, వాటికి ఒక ప్రాతిపదిక లేదు. అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి పదవి దక్కకపోవడం, అధికారం పోయిన తర్వాత పార్టీ అధ్యక్ష బాధ్యతలు దక్కకపోవడం, చివరకు బీఆర్ఎస్ఎల్పీ నాయకత్వాన్ని సైతం కేసీఆర్ తన దగ్గరే ఉంచుకోవడం, ఓ వైపు చెల్లెలి తిరుగుబాటు... ఇవన్నీ కేటీఆర్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మరోవైపు బావ హరీశ్‌రావు పార్టీని హస్తగతం చేసుకుంటారేమోనన్న బెంగ ఆయనను వెంటాడుతోంది. ఈ ఒత్తిడినంతా ముఖ్యమంత్రిపై తిట్ల రూపంలో కేటీఆర్ వెళ్లగక్కు తున్నాడు. ఇంట గెలిచి, రచ్చ గెలవాలనేది సామెత. ముందు ఆయన తన ఇంట్లో సమస్యలు పరిష్కరిం చుకొని తర్వాత ముఖ్యమంత్రిపై విమర్శలు చేయాలి. పథకాల్లో లోపాలపైన సద్విమర్శలు చేస్తే దానికి విలువ, ప్రయోజనం ఉంటుంది. అలాగాక బూతులతోనే రెచ్చిపోతే రేపు జరగనున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అభ్యర్థులు దొరకడం కూడా కష్టమవుతుంది.ఎకరానికి రూ.12వేలు రైతు భరోసా, ప్రతి కుటుంబం తినేలా సన్న బియ్యం పంపిణీ, అన్నదాతలకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ, సన్న వడ్లు క్వింటాకు రూ.500 బోనస్, 77 వేల ఉద్యోగ నియామకాలు, హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ చార్జీల పెంపు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఆడ బిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో తెలంగాణలో ప్రతి ఒక్క ఇంటికి సంక్షేమ ఫలాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజే స్తున్నారు. కేవలం ఏడాదిన్నరలోనే తెలంగాణ పాలనా రంగంపై చెరగని ముద్రవేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్న మూడేళ్లలో ఇదే రీతిలో పాలన కొనసాగిస్తే తమ పార్టీకి నామరూపాలు ఉండవన్న విషయం కేటీఆర్‌కు తెలుసు. అందుకే పాలనాపరమైన విమర్శలు మాని నీచమైన పదజాలంతో ముఖ్యమంత్రిపై కేటీఆర్ విమర్శలు చేస్తున్నారు. అధికారం, అహంకారంతో పాటు కేటీఆర్ అన్నిరకాల మత్తులూ వదిలించుకొని, సంస్కారయుతమైన భాష మాట్లాడాలి. లేకపోతే ఇప్పటికే చిత్తయిన బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ గడ్డ మీదనే భూస్థాపితం కావడం ఖాయం.

## భారతీయ భాషలన్నీ జాతీయ భాషలే

దేశంలో భాషా వివాదాలు తీవ్రమవుతున్న తరుణంలో ఆరెస్సెస్ అధికార ప్రతినిధి సునీల్ అంబేకర్ 'భారతీయ భాషలన్నీ జాతీయ భాషలే' అంటూ ఇటీవల ఓ ప్రకటన చేశారు. ఇది కేవలం ప్రకటన మాత్రమే కాదు.. దేశంలోని ప్రతి భాషకూ సమాన ప్రాధాన్యం ఉందని, ప్రాంతీయ భాషలంటూ లేవని ఆరెస్సెస్ స్పష్టం చేసింది. ఇది భాషా ఐక్యతకు సంబంధించిన చర్చలకు కొత్త, ఆశాజనకమైన కోణాన్ని అందించింది.భారతదేశం భిన్న భాషలకు నెలవు. ప్రజల సంస్కృతికి, గుర్తింపునకు భాష ప్రతీక. పౌరుల్లో దేశ సమగ్రతను, ఐక్యతను పెంపొందించాలంటే భాషా వైవిధ్యాన్ని గౌరవించడం, అన్ని భాషలకు సమాన ప్రాధాన్యం ఇవ్వడం అవసరం. రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షిస్తూ, అన్ని భాషలనూ ఆదరించడం ద్వారానే భారతదేశం ఒక బలమైన దేశంగా ముందుకు సాగుతుంది. కానీ దేశంలో కొంతకాలంగా హిందీని జాతీయ భాషగా రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిపై ప్రజల నుంచి, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇటీవలి కాలంలో కేంద్ర ప్రభుత్వం అధికారిక కమ్యూనికేషన్లలో, విద్యా విధానాల్లో హిందీ వినియోగాన్ని ప్రోత్సహించడానికి చేస్తున్న ప్రయత్నాలు మరోసారి వివాదానికి దారితీశాయి. ఉదాహరణకు.. మహారాష్ట్రలోని ప్రాథమిక పాఠశాలల్లో హిందీని మూడో భాషగా తప్పనిసరి చేయాలంటూ ప్రభుత్వం సర్క్యులర్‌ను జారీ చేసింది. కానీ శివసేన (ఉద్ధవ్ థాక్రే), మహారాష్ట్ర నవనిర్మాణ సేన వంటి పార్టీలు దీన్ని వ్యతిరే కించడంతో ఆ నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా దక్షిణాదిపై హిందీ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఆయా రాష్ట్రాలను ఏకం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. సినీ నటులు అజయ్ దేవగన్, కిచ్చా సుదీప్ మధ్య ఇటీవల ట్విట్టర్‌లో జరిగిన వాగ్వివాదం.. వంటి ఘటనలు కూడా



ఈ భాషా వివాదానికి జాతీయ స్థాయిలో రాజకీయ రంగులు పులిమాయి.ఈ నేపథ్యంలో ఆరెస్సెస్ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. వీరి ప్రకటనలో మరో కీలకమైన అంశం 'విద్యను మాతృభాషలోనే బోధించాలి' అనే సిఫార్సు. ఈ అంశం వెనుక శాస్త్రీయ, విద్యాపరమైన కారణాలు ఉన్నాయి. బోధన, అభ్యసన మాతృభాషలో జరిగినప్పుడే పిల్లలు ఆయా విషయాలను సులభంగా అర్థం చేసుకుంటారు. తద్వారా వారిలో సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన మెరుగుప డుతుంది. అలా కాకుండా చిన్నతనం నుంచే ఇతర భాషలను పిల్లలపై బలవంతంగా రుద్దడం వల్ల వారిపై అనవసరమైన మానసిక భారం పడుతుందని, ఇది వారి ఆలోచనా సామర్థ్యాన్ని దెబ్బతీస్తుందని భాషా శాస్త్రజ్ఞులు, విద్యావేత్తలు చెబుతున్నారు. 1956లో భాషా ప్రాతిపదికనే రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగింది. ఇది ప్రజలకు స్వభాషలో పరిపాలనను అందించి, వారి సాంస్కృతిక గుర్తింపును పరిరక్షించ డానికి దోహదపడింది. ఈ విషయాన్ని కేంద్రం గుర్తించాలి. ప్రస్తుత ఆరెస్సెస్ ప్రకటనను ఆచరణలో పెట్టి, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు సహకార స్ఫూర్తితో భాషా వైవిధ్యాన్ని రక్షించి, ప్రోత్సహించినప్పుడే దేశంలో భాషా సామరస్యం సుస్థిరమవుతుంది. ఇది దేశ సమైక్యతకు, అభివృద్ధికి బలమైన పునాది.

# ఏం జరుగుతోంది..?

ధన్ ఖడ్ హఠాత్తుగా రాజీనామా చేయడం వెనుక రాజకీయ కారణాలున్నాయనే చర్చ బాగా జరుగుతోంది. ఇదే సమయంలో బీహార్ ఎన్నికలు, విపక్ష కూటమిని బలహీనం చేసే చర్యలకు ఈ పరిణామం నాంది పలుకుతుందా అనే ప్రశ్నలు కూడా వస్తున్నాయి. సెప్టెంబర్ లో ఏం జరుగుతుందో చూడాలంటూ శివసేన నేత సంజయ్ రౌత్ చేసిన ట్వీట్ కూడా కొత్త సందేహాలకు తావిస్తోంది. ఇంకా రెండేళ్ల పదవీకాలం ఉన్నా.. ఉపరా ష్ట్రపతి పదవికి జగ్ దీప్ ధన్ ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలని చెప్పారు. కానీ నిజంగా అదే కారణమైతే.. ఉపరాష్ట్రపతిగానే ఎక్కువ సౌకర్యా లుంటాయి కదా అనే చర్చ జరిగింది. అది కచ్చితంగా అసలు కారణం కానే కాదని విపక్షాలు ముందే రగడ మొద లుపెట్టాయి. ధన్ ఖడ్ ను అవమానకరంగా తప్పించారనే పల్లవి ఎత్తుకున్నాయి. ఆయన్ను అర్థాంతరంగా పంపించా లనుకున్నా.. గౌరవంగా వ్యవహరించాల్సి ఉందనే అభిప్రాయం వెలిబుచ్చాయి.ధన్ ఖడ్ రాజీనామా విషయంలో తెర వెనుక పెద్ద కథే ఉందనే ప్రచారం గట్టిగా జరుగుతోంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజు ప్రొసీడింగ్స్ జాగ్రత్తగా చూస్తే.. ప్రభుత్వంతో ధన్ ఖడ్ కు ఎంతగా చెడిందో తెలిసిపోతుందనే విశ్లేషణలు వస్తున్నాయి. సాధారణంగా సుప్రీంకోర్టు జడ్జిపై అభిశంసన అంటే చాలా సీరియస్ వ్యవహారం. అభిశంసన పెట్టాలని సర్కారు నిర్ణయం తీసుకున్నా.. దాన్ని ఎలా పెట్టాలనే విషయంలో ఓ ప్లాన్ ఉంటుంది. రాజ్యసభ ఛైర్మన్ గా ఉన్న వ్యక్తి అటు ప్రతిపక్షం, ఇటు అధికార పక్షంతో మాట్లాడి.. ఇద్దరి అభిప్రాయం తెలుసుకుని.. అందుకు అనుగుణంగా అభిశంసనపై ముందుకెళ్లాలి. కానీ ఇక్కడ జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసన విషయంలో.. సర్కారు ఉద్దేశమేంటో ధన్ ఖడ్ తెలుసు కోలేదు. అధికార పక్షం ఆయన్ను కన్విన్స్ చేసే ప్రయత్నం చేసినా.. ఆ ఛాన్స్ ఇవ్వలేదు. అదే సమయంలో ప్రతిపక్షంతో మాత్రం సంప్రదింపులు జరిపారు. వారి అభి ప్రాయాలకు అనుగుణంగా.. సభలో విపక్షాలు ఇచ్చిన అభిశంసన తీర్మానాన్ని టేకప్ చేశారు. దీంతో అధికార పక్షం జోక్యం చేసుకుని.. అదే రోజు లోక్ సభలో అభిశంసన తీర్మానం పెట్టిన సంగతి చెప్పాల్సి వచ్చింది.అప్పుడు కూడా ధన్ ఖడ్ ఊరుకోకుండా.. సభా సంప్రదాయాల ప్రకారం.. రూల్ పొజిషన్ ప్రకారం.. ఇద్దరు సభాపతులు వేసే సంయుక్త కమిటీ ఈ అభిశంసన విషయంలో తదుపరి చర్యలు తీసుకుంటుందని ప్రకటించారు. ఇక్కడే అధికార పక్షం మనస్తాపానికి



గురైంది. సాధారణంగా అయితే మొదట ఏ సభలో అభిశంసన తీర్మానం పెడితే.. అక్కడే తదుపరి చర్యలు ఉంటాయి. లోక్ సభలో ప్రతిపక్షాల్ని కలుపుకుని ఏకగ్రీవంగా తీర్మానం పెట్టిన సర్కారు.. రాజ్యసభలోనూ అలాగే ప్లానే చేద్దామని భావించింది. కొద్ది రోజులు సమయం తీసుకుందామనుకుంది. కానీ అధికార పక్షంతో సంప్రదించని ధన్ ఖడ్.. తనకు తోచినట్టుగా చేసేశారు. ఇది సర్కారుకు ఆరోజు ఇచ్చిన మొదటి షాక్ అనుకోవాలి. ఇక్కడితో ఆపేసినా.. వ్యవహారం మరో విధంగా ఉండేదేమో. కానీ ఇదే ఊపులో జస్టిస్ శేఖర్ యాదవ్ అభిశంసన గురించి కూడా పట్టించుకున్నారు ధన్ ఖడ్. అసలు ఆ అభిశంసన పెట్టడానికే అధికారపక్షం వ్యతిరేకంగా ఉంది. అయినా సరే వారి ఉద్దేశాల్ని ధన్ ఖడ్ తెలుసుకునే ప్రయత్నం చేయలేదు. ఇలా రెండు అభిశంసన తీర్మానాల విషయంలోనూ విపక్ష వైఖరికి అను గుణంగానే ప్రవర్తించారు. దీంతో అధికార పక్షం అసంతృప్తి కాస్తా ఆగ్రహంగా మారింది.ఓవైపు ఇంత జరిగాక.. మళ్లీ ఆపరేషన్ సిందూర్ గురించి ఖర్గే సుదీర్ఘ ప్రసంగం చేస్తున్నా.. ఆపకుండా చోద్యం చూశారు ధన్ ఖడ్. అక్కడ కూడా సభా నాయకుడి హోదాలో జేపీ నడ్డా జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. ఆ సమయంలో విపక్ష సభ్యులు గొడవ చేయడంతో.. నేను చెప్పేదే రికార్డుల్లోకి వెళ్తుంది.. మీ రభస కాదని నడ్డా అన్నారు. ఆ వ్యాఖ్యలపై విపక్షం కూడా పెద్దగా అభ్యంతరం వ్యక్తం చేయలేదు. అయినా సరే ధన్ ఖడ్ నడ్డా వ్యాఖ్యల్ని భూతద్దంలో చూశారు. ఏకంగా నడ్డా వ్యాఖ్యలపై బీఏసీ మీటింగ్ పెట్టారు. ఇది సర్కారుకి తలకొట్టేసినట్టైంది. ధన్ ఖడ్ తీరుకు నిరసనగానే మంత్రులు జేపీ నడ్డా, కిరణ్ రిజిజు బీఏసీకి గైర్హాజరయ్యారనే చర్చ జరిగింది. అప్పటికీ అధికార పక్షం బీఏసీకి పూర్తిగా దూరం కాలేదు. మరో మంత్రి మురుగన్ ప్రభుత్వ ప్రతినిధిగా అటెండ్ అయ్యారు. ఆ తర్వాత కూడా ప్రభుత్వంతో మాట్లాడాలని ధన్ ఖడ్ అనుకోలేదు. ఇవన్నీ కాకుండా కొద్ది రోజుల ముందు ఆప్ అధినేత కేజ్రీవాల్ కు ఆయన అపాయింట్ మెంట్ ఇచ్చారు. పైగా కేజ్రీవాల్ తో కొన్ని అనవసర విషయాలు పంచుకున్నారని, మాట్లాడారని సర్కారు అభిప్రాయ పడింది. ఇలా పదేపదే రాజకీయంగా ఇబ్బందులు సృష్టిస్తున్న ధన్ ఖడ్ ను ఉపేక్షిస్తే కోరి కష్టాలు కొనితెచ్చుకు న్నట్టేనని ప్రభుత్వం ఫిక్సైంది. దీంతో అసాధారణ రీతిలో అవిశ్వాసానికీ సిద్ధమేననే సంకేతాలిచ్చింది. అంటే తప్పుకుంటారా.. తప్పించమంటారా అనే స్థాయిలో ఒత్తిడి తెచ్చింది. అందుకే వారం రోజుల క్రితమే 2027 దాకా పదవిలో ఉంటానని చెప్పిన ధన్ ఖడ్.. అనూహ్యంగా తప్పుకోవాల్సి వచ్చిందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి.ధన్ ఖడ్ స్థానంలో ఎవర్ని ఉపరాష్ట్రపతిని చేస్తారనే విషయంలోనూ రాజకీయ కోణమే ఎక్కువగా బయటప డుతోంది. బీహార్ ఎన్నికల తరుణంలో.. నితీష్ ను ఢిల్లీ తీసుకొచ్చి.. బీజేపీ సీఎం ఫేస్ తో అక్కడ ఎన్నికలకు వెళ్తారనే ప్రచారం జరుగుతోంది. ఓ ఆర్జేడీ ఎమ్మెల్యే కూడా నితీష్ ఉపరాష్ట్రపతి అవుతారనే హింట్ ఇచ్చారు. మరో ఎమ్మెల్యే నితీష్ వైస్ ప్రెసిడెంట్ అయితే బీహార్ కు మంచిదని కామెంట్ చేశారు. అలాగే కొంతకాలంగా బీజేపీతో సన్నిహితంగా ఉంటున్న కాంగ్రెస్ నేత థరూర్ పేరు కూడా ప్రచారంలోకి వచ్చింది. గతంలో కాంగ్రెస్ ను వీడిన గులాం నబీ ఆజాద్ కూ ఛాన్స్ ఉంటుందని అంటున్నారు. ఫైనల్ గా ఎవరెన్ని ఊహాగానాలు చేసినా.. మోడీ మనసులో ఉన్న వ్యూహమేంటో మాత్రం చివరి వరకూ అంతుచిక్కే అవకాశం లేదు. మరి నిజంగా వీరి పేర్లలో ఏదొకటి ఫైనల్ చేస్తారా.. లేదంటే బీజేపీ సీనియర్ నేతలు ఎవర్నైనా అదృష్టం వరిస్తుందా అనేది చూడాల్సి ఉంది.నిజానికి ధన్ ఖడ్ కు రాజకీయ ఉద్దేశాలుండే అవకాశం లేదు. ఎందుకంటే ఆయన కొన్నాళ్లుగా యాక్టివ్ పాలిటిక్స కు దూరంగా ఉన్నారు. ఇప్పుడు ధన్ ఖడ్ వ్యవ హారశైలి చూశాక ఏ పార్టీ కూడా ఆయనకు అవకాశాలిచ్చే అవకాశం కూడా తక్కువే. మరి ఉపరాష్ట్రపతి పదవిని నేర్పుగా నిభాయించకుండా.. ప్రభుత్వంతో సరైన రీతిలో సంప్రదింపులు జరపకుండా.. స్వతంత్రించి ఏం సాధించా రనేది ఆయనకే తెలియాలి. ఉపరాష్ట్రపతిగా హుందాగా ఉండాల్సిన ధన్ ఖడ్ అలా వ్యవహరించలేదు. ఆయన తీరుకు తగ్గట్టుగానే సర్కారు కూడా వీడ్కోలు విషయంలో గౌరవం ఇవ్వలేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

## విద్యా వికాసానికి విద్యా మంత్రి బాటలు!

విద్య ఒక్కటే సామాజిక అసమానతలను రూపుమాపే సాధనం. అటువంటి విద్యా రంగాన్ని ఒక పథకం ప్రకారం గత ప్రభుత్వం ధ్వంసం చేసి దాని పీకనులి మిన పరిస్థితుల్లో మళ్లీ విద్యా రంగంలో పునరుత్తేజం తేవాలని, ఆధునిక జీవన ప్రమాణాలకు తగినట్లుగా ప్రభుత్వ విద్యను పరిపుష్టం చేయాలనే తలంపుతో ఏపీ విద్యా మంత్రి నారా లోకేష్ విద్యారంగాన్ని ముందుండి నడిపిస్తున్నారు.తల్లి దండ్రుల ఆశలు, ఉపాధ్యాయుల బాధ్యత, ప్రభుత్వ సంకల్పంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు నారా లోకేష్ శ్రీకారం చుట్టారు. రాష్ట్ర విద్యా వ్యవస్థను సమూలంగా మార్పులకు పలు కీలక సంస్కరణలు తీసుకొ స్తున్నారు. పాత విధానాలకు స్వస్తి పలికి ఆధునిక విద్యా మోడల్ ను తీసుకువస్తున్నారు. అందులో భాగంగా కొన్ని ప్రధాన చర్యలు చేపట్టారు. పాఠశాలల పనితీరు, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల అభ్యాస పురోగతి, తల్లి దండ్రులతో సమావేశాలు, ప్రతి స్కూల్ వివరాలను డిజిటల్ డాష్ బోర్డ్ లో నమోదు చేసి, సమీక్షలు చేయనున్నారు. విద్యను అందరికీ చేరువ చేసి ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను తిరిగి తీసుకురావడానికి ఆయన కృషి చేస్తున్నారు.. విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని తెచ్చిన సంస్కరణలు రాష్ట్ర విద్యా రంగానికి ఒక విశిష్ట మలుపు తిప్పనున్నాయి. ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్యవరకు సమగ్ర అభివృద్ధే ధ్యే యంగా పని చేస్తున్నారు.విద్యార్థుల విద్యా పురోగతిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకమని భావించి, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్- టీచర్ మీటింగ్స్ తప్పనిసరి చేశారు. ముఖ్యంగా ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత పాఠశాలల వరకు పీటీఎంలను విధిగా నిర్వహించాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. తల్లిదండ్రుల మద్దతు లేకుండా విద్యార్థుల అభివృద్ధి సాధ్యం కాదని తల్లిదండ్రుల కలలలో, ఉపాధ్యాయుల ఆశయాలలో విద్యార్థుల కళ్లలో వెలిగే శాశ్వత వెలుగు, ఈ కలల వెలుగును కార్య రూపంలోకి తీసుకురావాలన్న దృఢ సంకల్పంతో విద్యాశాఖ మంత్రి తల్లిదండ్రులతో నిర్వ హించిన సమాలోచన ప్రపంచంలోనే అతి పెద్ద తల్లిదండ్రుల సమావేశం.2025 జూన్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన 2.0 కార్య క్రమంలో దాదాపు 2.3 కోట్ల మంది తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్ గిన్నిస్ రికార్డు సృష్టించింది. కానీ ఇది కేవలం గణాంకాల ఘనత కాదు. ఇది ఒక కొత్తతరం విద్యా దిశకు రాష్ట్ర ప్రజల భాగస్వామ్య సంకేతం. విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రుల అవగాహన. ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిని, ప్రగతిని తల్లి దండ్రులు ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ఇది వేదిక. తల్లి దండ్రులు పాఠశాలలపై నమ్మకాన్ని కలిగి



ఉండేలా చేయడం, తల్లిదండ్రులను పాలనలో భాగస్వా ములుగా మార్చడం, పాఠశాలల్లో మెరుగుదల కోసం తల్లిదండ్రుల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించడం, విద్యా విధానాలు ప్రజల అభిరుచులకు దగ్గరగా ఉండేలా చేయడం, విద్యా మంత్రి సమక్షంలో పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0ని నిర్వర్తించారు. ఈ భేటీలలో విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులతో మాట్లాడటం జరిగింది.చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లల కోసం డబ్బులు వెచ్చిస్తున్నారే తప్ప, సమయాన్ని వెచ్చించట్లేదు. భారీగా ఫీజులు కట్టి కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివించడం, ఖరీదైన వస్తువులను కొనివ్వడం, విలాసవం తమైన టూర్లు చేయించడం ద్వారా పిల్లలను బాధ్యతతో పెంచుతున్నామనుకుంటున్నారు. కానీ పిల్లలు ఏ సబ్జెక్టును ఎలా చదువుతు న్నారు, పాఠాలు ఎంతవరకు అర్థమవు తున్నాయి, ఉపాధ్యాయుల బోధన ఎలా ఉందనే విషయాలను అస్సలు పట్టించుకోరు.. ఫీజులు కడుతున్నాం కాబట్టి తమ పిల్లల్ని చదివించే బాధ్యత కూడా ఉపాధ్యాయులదే, విద్యాసంస్థలదే అనుకొంటున్నారు. కానీ అది సరికాదు. వాస్తవానికి దాదాపు 80 శాతం తల్లిదం డ్రులకు తమ పిల్లలకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయుల పేర్లు కూడా తెలియదు.. వారు బోధించే సబ్జెక్టు పేరుతోనే టీచర్లను పిలుస్తుంటారు పిల్లలు. కొందరు తల్లిదండ్రులు కూడా పిల్లల్ని స్కూల్ లో చేర్పించేటప్పుడు తప్ప మరెప్పుడూ స్కూల్ మొహం చూడరు. ఇటువంటి ధోరణి సరికాదు.. అందుకే పాఠశాలలు క్రమం తప్పకుండా 'పేరెంట్స్ మీటింగ్స్ నిర్వహించాలి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి మాట్లాడుకోవడం ద్వారా విద్యార్థులు ఎలా చదువుతున్నారు? వారి మానసిక స్థితి ఏమిటి? వారికి ఎలాంటి మార్గదర్శనం అవసరం అన్నది అర్థమ వుతుంది.ప్రభుత్వ పాఠశాలల పునరుజ్జీవనానికి ప్రజల తోడ్పాటు ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాల లోపాలు, బోధన ప్రమాణాలు, వసతులు మొదలైన అంశాలపై తల్లిదండ్రుల స్పందన, ప్రభుత్వ పాఠశాల అంటేనే నాణ్యత అన్న నమ్మకాన్ని ప్రతిష్టించాలన్న లక్ష్యం ప్రభుత్వానికి ఉంది. అందుకే విద్యను ఒక ఉద్యమంగా మార్చి, ప్రజలతో కలిసి ముందుకు నడవాలన్న సంకల్పం, విద్యార్థి విజయానికి కుటుంబం, పాఠశాల కలిసి చేయవలసిన బాధ్యత ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఆ మధ్యలో సమన్వయ కర్తగా ఉంటుంది. ఈ కార్యక్రమంతో ఒక నూతన అధ్యాయానికి నాంది పలికింది ప్రభుత్వం. ఇది కేవలం ఒక సమావేశం కాదు. ఇది తల్లిదండ్రుల ఆశలు, విద్యార్థి భవిష్యత్తు, ఉపాధ్యాయుని బాధ్యత, ప్రభుత్వ సంకల్పం అన్నిటినీ కలిపిన, ఒక సార్వజనిక విజ్ఞాన వేదిక. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా, ప్రపంచ స్థాయి విద్యను అందించే దిశగా మంత్రి లోకేష్ ప్రణాళికలు సిద్ధం చేశారు.

# మాల్దీవులకు చేరుకున్న ప్రధాని మోదీ..

## ఘన స్వాగతం పలికిన అధ్యక్షుడు




**ఢిల్లీ :** రెండు రోజుల యునైటెడ్ కింగ్ డమ్ పర్యటన ముగించిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, శుక్రవారం మాల్దీవుల రాజధాని మాలేలో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు, విదేశాంగ మంత్రి, రక్షణ మంత్రి, ఆర్థిక మంత్రి, హోంల్యాండ్ సెక్యూరిటీ మంత్రి వంటి ఉన్నతాధికారులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాలే నగరం భారత జాతీయ పతాకాలు, రంగురంగుల బ్యానర్లు, భారీ పోస్టర్లతో ఆకర్షణీయంగా మారింది.మోదీ రాక సందర్భంగా మాలేలోని రిపబ్లిక్ స్క్వేర్, ప్రధాన రహదారులు, అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వచ్చే మార్గాలు అందంగా సిద్ధం చేశారు. భారత సంతతికి చెందిన ఎందరో విమానాశ్రయం సమీపంలో రహదారుల వెంబడి త్రివర్ణ పతాకాలను ఊపుతూ, నినాదాలతో మోదీకి ఉత్సాహభరితంగా స్వాగతం పలికారు. ఈ దృశ్యం భారత్-మాల్దీవుల స్నేహబంధానికి, రాజకీయ, ప్రజా స్థాయి సౌహార్దానికి ప్రతీకగా నిలిచింది.అధ్యక్షుడు ముయిజ్జు ఆహ్వానం మేరకు, జూలై 26న మాల్దీవుల 60వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ముయిజ్జు అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, ఏ విదేశీ దేశాధినేత, ప్రభుత్వాధినేత కానీ మాల్దీవులను సందర్శించడం ఇదే మొదటిసారి. మోదీ ప్రధానమంత్రిగా మాల్దీవులకు ఇది మూడో పర్యటన. ఈ సందర్భంగా భారత్-మాల్దీవుల మధ్య 60 ఏళ్ల దౌత్య సంబంధాల చరిత్ర కొనసాగుతోంది.జులై 25-26 తేదీల్లో జరిగే ఈ పర్యటనలో మోదీ, అధ్యక్షుడు ముయిజ్జుతో సమగ్ర చర్చలు జరపనున్నారు. భారత్ సహకారంతో మాల్దీవుల్లో నిర్మితమవుతున్న అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ఆయన ప్రారంభించనున్నారు. ఈ పర్యటన భారత్-మాల్దీవుల సంబంధాలకు కీలకమైనదిగా భావిస్తున్నారు. గతంలో ముయిజ్జు పాలనలో రెండు దేశాల మధ్య సంబంధాలు కొంత హాట్ టాపిక్ గా మారిన నేపథ్యంలో ఈ సందర్శన వారికి కొత్త అవకాశాలను అందించనుంది.తన పర్యటనకు ముందు, మోదీ ఒక ప్రకటనలో ఇలా తెలిపారు. మాల్దీవులతో మన దౌత్య సంబంధాలు ఆరు దశాబ్దాలు పూర్తి చేసుకున్న ఈ సందర్భంలో, అధ్యక్షుడు ముయిజ్జు, ఇతర రాజకీయ నాయకులతో సమావేశమై, సమగ్ర ఆర్థిక, సముద్ర భద్రతా భాగస్వామ్యం కోసం మా ఉమ్మడి దృష్టిని ముందుకు తీసుకెళ్లాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో శాంతి, సంపద, స్థిరత్వం కోసం మా సహకారాన్ని మరింత పెచుకోవాలని భావిస్తున్నట్లు చెప్పారు. దీంతో ఈ పర్యటన భారత్-మాల్దీవుల మధ్య స్నేహ బంధాన్ని మరింత బలోపేతం చేయనుంది.

## ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంది..




**ఢిల్లీ :** ఆపరేషన్ సిందూర్ పై రక్షణ శాఖ చీఫ్, సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ''ఇప్పటికీ కొనసాగుతోంది'' అని శుక్రవారం చెప్పారు. దేశ సైనిక సంసిద్ధత హై అలర్ట్ లో ఉందని, 24 గంటలూ, ఏడాది పొడవునా ఉంటుందని చెప్పారు. ఢిల్లీలోని సుబ్రతో పార్క్ లో జరిగిన రక్షణ సదస్సులో ఆయన ప్రసంగిస్తూ.. సైన్యానికి ఇన్ఫర్మేషన్ వారియర్స్, టెక్నాలజీ వారియర్స్, నిపుణులు కూడా అవసరమని చెప్పారు. భవిష్యత్తులో సైనికులకు ఈ మూడింటిపై పట్టు ఉండాలని అన్నారు.యుద్ధంలో రన్నరప్ లు లేరని, ఏ సైన్యం అయినా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, హై లెవల్ ఆపరేషనల్ సంసిద్ధతకు కొనసాగించాలని సీడీఎస్ అన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, మే 7న భారత్ ''ఆపరేషన్ సిందూర్'' నిర్వహించింది. పీఓకే, పాకిస్తాన్ లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో 100కు పైగా లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ దాడులకు ప్రతిస్పందగా పాకిస్తాన్ చేసిన దాడుల్ని భారత్ తిప్పికొట్టింది. పాకిస్తాన్ వైమానిక దళానికి చెందిన 11 ఎయిర్ బేసుల్ని భారత్ సైన్యం నాశనం చేసింది.



# రెస్టారెంట్ ఉద్యోగికి రూ.4.60 కోట్ల జీఎస్టీ..

- నంద్యాల జిల్లాలో జీఎస్టీ కలకలం
- రెస్టారెంట్ ఉద్యోగికి రూ.4.60 కోట్ల జీఎస్టీ
- ఫిర్యాదు తీసుకోని హైదరాబాద్ పోలీసులు




**హైదరాబాద్ ,ఫ్లాష్ ఇండియా :** నంద్యాల జిల్లాలో జీఎస్టీ కలకలం రేపింది. మిడుతూరు మండలం పైపాలెంకు చెందిన నవీన్ కుమార్ రెడ్డి అనే వ్యక్తికి రూ.4.60 కోట్లు జీఎస్టీ చెల్లించాలని నోటీసులు వచ్చాయి. రెస్టారెంట్ ఉద్యోగినైన తనకు కోట్లలో జీఎస్టీ రావడంతో ఒక్కసారిగా షాక్ అయ్యాడు. జీఎస్టీ నోటీసులపై అటు మిడుతూరు, ఇటు హైదరాబాద్ పోలీసులను ఆశ్రయించినా ఫిర్యాదు తీసుకోలేదు. ఏమి చేయాలో అర్థంకాక సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించేందుకు నవీన్ సిద్ధమయ్యాడు. సైబర్ క్రైమ్ పోలీసులు అయినా తనను ఆదుకోవాలని నవీన్ విజ్ఞప్తి చేస్తున్నాడు.నవీన్ కుమార్ రెడ్డి గతంలో పొగాకు వ్యాపారం చేసి జీఎస్టీ చెల్లించాడు. పొగాకు వ్యాపారంలో నష్టం చవిచూశాడు. వ్యాపారం మానేసిన నవీన్.. ప్రస్తుతం హైదరాబాద్ లో రెస్టారెంట్ లో పని చేస్తున్నాడు. ఉచితంగా ఐటీ రిటర్న్స్ దాఖలు చేస్తామంటే.. అపరిచిత వ్యక్తిని ఆన్ లైన్ లో సంప్రదించాడు. ఆ అపరిచిత వ్యక్తి ప్రతినెల ఉచితంగా రిటర్న్స్ రెగ్యులర్ చేశాడు. ఆ తరువాత నవీన్ రెడ్డి పేరు మీద బంగారు వ్యాపారం చేసి జీఎస్టీ ఎగ్గొట్టాడు. జీఎస్టీ చెల్లించాలని నవీన్ రెడ్డికి సెంట్రల్ జీఎస్టీ అధికారులు నోటీసులు పంపారు. రూ.4.60 కోట్లు జీఎస్టీ చూసి అతడు షాక్ అయ్యాడు.నవీన్ కుమార్ రెడ్డి జరిగిన మోసాన్ని సెంట్రల్ జీఎస్టీ అధికారులకు వివరించాడు. జరిగిన మోసంపై కంప్లైంట్ చేసేందుకు బాధితుడు మిడుతూరు పోలీసులను ఆశ్రయించాడు. ప్రస్తుతం హైదరాబాద్ లో ఉంటున్నందున అక్కడే ఫిర్యాదు చేయాలని మిడుతూరు పోలీసులు చెప్పారు. హైదరాబాద్ లో ఫిర్యాదు చేయడానికి వెళ్తే.. మిడుతూరులోనే ఫిర్యాదు చేయాలని చెప్పారు. అటు మిడుతూరు, ఇటు హైదరాబాద్ పోలీసులు ఫిర్యాదు తీసుకోకపోవడంతో ఆందోళన చెందాడు. ఏమి చేయాలో అర్థంకాక చివరకు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించేందుకు నవీన్ సిద్ధమయ్యాడు.

## పాలస్తీనా ఏర్పాటుకు ఫ్రాన్స్ అధ్యక్షుడు మద్దతు..



**ఢిల్లీ :** హమాస్ అంతమే లక్ష్యంగా గత కొన్ని నెలలుగా గాజాపై ఇజ్రాయెల్ భీకరదాడులు చేస్తోంది. వందలాది మంది పాలస్తీనా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇక గాజాను స్వాధీనం చేసుకుంటామంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రకటించారు.కానీ అందుకు విరుద్ధంగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ కొత్త రాగం అందుకున్నారు. పాలస్తీనా దేశాన్ని ఏర్పాటు చేయాల్సిందేనని తెలిపారు. సెప్టెంబర్ లో జరిగే ఐక్యరాజ్య సమితి సమావేశంలో ఈ విషయాన్ని అధికారికంగా లేవనెత్తుతున్నట్లు వెల్లడించారు. గాజాలో యుద్ధాన్ని ముగించి పౌర జనాభాను రక్షించడం నేటి అత్యవసర ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సెప్టెంబర్ లో పాలస్తీనా దేశాన్ని గుర్తించడానికి ఫ్రాన్స్ ముందుకు కదులుతుందని ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ గురువారం ప్రకటించారు.ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ప్రకటనను హమాస్, ముస్లిం దేశాలు స్వాగతించాయి. సరైన సమయంలో ఇది సానుకూల అడుగుగా అభివర్ణించింది. మాక్రాన్ చేసిన ప్రతిజ్ఞను హమాస్ ప్రశంసించింది. అయితే ఈ ప్రకటనపై ట్రంప్, నెతన్యాహు తీవ్రంగా మండిపడ్డారు. నిర్లక్ష్యం, సిగ్గుచేటు అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తాయి.మాక్రాన్ ప్రకటనను అమెరికా, ఇజ్రాయెల్ తీవ్రంగా ఖండించాయి. అక్టోబర్ 7 నాటి దాడి బాధితుల ముఖంపై చెంపదెబ్బలాంటిదని అమెరికా దేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అభివర్ణించారు. పాలస్తీనాను గుర్తించడమంటే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడమేనని.. ఇది ఇజ్రాయెల్ అస్తిత్వానికే ముప్పు కలిగిస్తుందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు తెలిపారు.ప్రస్తుతం గాజాలో ఆకలి కేకలు ఎక్కువైపోయాయి. చాలా నెలలుగా యుద్ధం జరగడంతో ఆహారం సరఫరా నిలిచిపోయింది. దీంతో గాజా ప్రజలు ఆకలితో తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. కొంత మంది ప్రాణాలు పోతున్నాయి. చిన్నారులు, వృద్ధులు ఆకలితో ప్రాణాలు వదులుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో మాక్రాన్.. పాలస్తీనా దేశాన్ని ఏర్పాటు చేసి ప్రజల్ని రక్షించాల్సిందేనని పేర్కొన్నారు. ఈ వ్యవహారం ఎలా ముందుకు సాగుతుందో వేచి చూడాలి.

## చరిత్ర సృష్టించిన ఇండియన్ రైల్వే..

- హైడ్రోజన్ రైలుతో చరిత్ర సృష్టించిన ఇండియన్ రైల్వేస్..
- చెన్నైలో తొలిసారి హైడ్రోజన్-పవర్ కోచ్ పరీక్ష సక్సెస్..
- భారత్ రైల్వే టెక్నాలజీలో అగ్రస్థానికి చేరుతుంది: అశ్విని వైష్ణవ్..

**ఢిల్లీ :** భారత రైల్వే చరిత్ర సృష్టించింది. గ్రీన్ రైల్ ఆవిష్కరణలో భాగంగా, భారత్ తన మొదటి హైడ్రోజన్-శక్తితో నడిచే రైలు కోచ్ ను విజయవంతంగా పరీక్షించింది. చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ICF)లో ఈ పరీక్ష జరిగింది. దీనికి సంబంధించిన విషయాలను రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ధ్రువీకరించారు. ఆయన టెస్ట్ రన్ వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు.భారత్ ప్రస్తుతం 1,200 HP హైడ్రోజన్-శక్తితో నడిచే రైలును అభివృద్ధి చేస్తోందని, ఇది హైడ్రోజన్ రైల్వే సాంకేతికతలో ప్రపంచ అగ్రదేశాల సరసన మన దేశాన్ని నిలబెట్టే కీలక సంఘటన అని ఆయన పేర్కొన్నారు. "మొదటి హైడ్రోజన్-పవర్ తో నడిచే కోచ్ (డ్రైవింగ్ పవర్ కార్) చెన్నైలోని ICFలో విజయవంతంగా పరీక్షించబడింది. భారతదేశం 1,200 HP హైడ్రోజన్ రైలును అభివృద్ధి చేస్తోంది. ఇది భారతదేశాన్ని హైడ్రోజన్-శక్తితో నడిచే రైల్ టెక్నాలజీలో అగ్రగామిగా ఉంచుతుంది" అని ఎక్స్ లో పోస్ట్ చేశారు. ''హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్'' చొరవ కింద 35 హైడ్రోజన్-పవర్డ్ రైళ్లను నడపాలని యోచిస్తున్నట్లు 2023లో అశ్విని వైష్ణవ్ రాజ్యసభకు తెలియజేశారు. ప్రతీ రైలుకు రూ. 80 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు.



## రాజస్థాన్‌లో ఘోర విషాదం..

- స్కూల్ బిల్డింగ్ కూలి నలుగురు మృతి



**రాజస్థాన్ :** రాజస్థాన్ లో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఝులావర్ లో శుక్రవారం ఉదయం ప్రార్థనలు జరుగుతుండగా ఒక్కసారిగా పాఠశాల భవనం కుప్ప కూలిపోయింది. ఈ ప్రమాదంలో నలుగురు చిన్నారులు మృతిచెందగా.. పలువురు శిథిలాల కింద చిక్కుకున్నారు. పాఠశాల భవనం కూలిపోయిన సమయంలో 60-70 మంది పిల్లలు చిక్కుకున్నట్లు అనుమానం.సమాచారం అందుకున్న స్థానికులు, పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని శిథిలాలను తొలగించారు. ప్రస్తుతం నలుగురు చిన్నారుల మృతదేహాలను బయటకు తీశారు. దీంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అప్పటిదాకా కళ్ల ముందు తిరిగిన పిల్లలు ఒక్కసారిగా విగతజీవులుగా మారడంతో రోదనలు మిన్నంటాయి. ఇక రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి.. అధికార యంత్రాంగం సహాయ చర్యల్లో పాల్గొనాలని ఆదేశించింది.అధికారుల నివేదిక ప్రకారం.. రాజస్థాన్ లోని ఝులావర్ లోని పిప్లోడి ప్రాథమిక పాఠశాల పైకప్పు కూలిపోయినట్లుగా చెప్పారు. 60 మందికి పైగా పిల్లలు శిథిలాల కింద చిక్కుకున్నట్లు భావిస్తున్నారు. గాయపడిన పిల్లలను ఆసుపత్రికి తరలించారు. క్రేన్ల సహాయంతో అధికారులు శిథిలాలను తొలగిస్తున్నారు.

## ఘజియాబాద్‌లో భారీ దోపిడీ..

- ఫుడ్ డెలివరీ ఏజెంట్ల వేషంలో వచ్చి చోరీ

**ఉత్తరప్రదేశ్ :** ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్ లో పట్టపగలే దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. ఫుడ్ డెలివరీ ఏజెంట్ల వేషంలో వచ్చి నగల షాపు దోచుకెళ్లారు. సిబ్బందిని బెదిరించి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.బ్లింకిట్, స్విగ్గీ డ్రస్ లు ధరించిన ఇద్దరు వ్యక్తులు హెల్మెట్లు ధరించి జ్యువెలరీ షాపులోకి వచ్చారు. ఒక ఉద్యోగిని నెట్టివేసి దుకాణంలోకి బలవంతంగా ప్రవేశించారు. గురువారం మధ్యాహ్నం 3:30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది.దొంగలిద్దరూ కూడా డిస్ ప్లేలో ఉన్న ఆభరణాలు బ్యాగ్ లో వేసుకుని వేగంగా బైక్ పై పారిపోయారు. నిమిషాల వ్యవధిలోనే దుకాణాన్ని ఖాళీ చేసేశారు. కేవలం ఐదు, ఆరు నిమిషాల్లోనే దోపిడీ పూర్తి చేశారు. దాదాపు 20 కిలోల వెండి, 125 గ్రాముల బంగారం ఎత్తుకెళ్లారు. దొంగలు పారిపోగానే దుకాణ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ దోపిడీలో షాపులో పనిచేస్తున్న వ్యక్తి ప్రమేయం ఉందా అనే కోణంలోను దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. దొంగతనానికి గురైన వస్తువుల విలువ దాదాపు రూ.30 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు.


## చంపాలని వచ్చి అడ్డంగా బుక్కయ్యారు



**భద్రాచలం ,ఫ్లాష్ ఇండియా :** పోలీసులను లక్ష్యంగా చేసుకుని మందు పాతర అమరుస్తుండగా నలుగురు మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఛత్తీస్ గఢ్ లోని సుక్మా జిల్లా, జేగురుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని బేదిరే అటవీ ప్రాంతంలో పోలీసులను లక్ష్యంగా చేసుకుని టిఫిన్ బాంబు అమరుస్తున్నారు. ఈ క్రమంలో నలుగురు మావోయిస్టులు పోలీసులకు అడ్డంగా బుక్కయ్యారు. ఈ సంఘటనలో పోలీసులు వారిని అరెస్టు చేసి, ఒక టిఫిన్ బాంబును స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టు కార్యకలాపాలపై భద్రతా బలగాలు తీవ్ర నిఘా పెంచాయి.

## తెలంగాణ సచివాలయంలో ప్రమాద ఘంటికలా..?

- తెలంగాణ సచివాలయంలో మరోసారి విరిగిపడ్డ పెచ్చులు
- భయాందోళనకు గురైన సచివాలయ సిబ్బంది
- సీఎం కాన్వాయ్ వచ్చే మార్గంలోనూ కూలిన పెచ్చులు
- గత వారం రోజుల నుంచి సచివాలయం కు రిపేర్లు చేస్తున్న సిబ్బంది



**హైదరాబాద్ ,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని సచివాలయంలో మరోసారి పెచ్చులు ఊడిపడటం కలకలం రేపింది. భారీ వర్షాలకు తడిసి పెచ్చులు ఊడిపడటంతో సచివాలయ సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వచ్చే మార్గంలోనూ పెచ్చులు కూలిపోవడం ఆందోళన కలిగిస్తోంది. గత వారం రోజుల నుంచి సచివాలయానికి మరమ్మతులు (రిపేర్లు) చేస్తున్నప్పటికీ, ఈ ఘటన చోటుచేసుకోవడం పనుల నాణ్యతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.సచివాలయ భవనం కొత్తగా నిర్మించినప్పటికీ, వర్షాలకు పెచ్చులు ఊడిపోవడం భద్రతాపరమైన ఆందోళనలకు దారితీస్తోంది. సిబ్బంది భద్రతపై అధికారులు తక్షణమే దృష్టి సారించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వర్షాకాలంలో భవన నిర్వహణపై మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని ఈ ఘటన స్పష్టం చేస్తోంది.

## నా భార్య ఫోన్ ను సీఎం ట్యాప్ చేశాడు

**హైదరాబాద్ ,ఫ్లాష్ ఇండియా :** ఫోన్ ట్యాపింగ్ కేసుపై బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ రెడ్డి నువ్వు ఇట్లనే నోటి కొచ్చినట్టు మాట్లాడితే నువ్వు ఎవరెవరితో తిరిగావో ఆ 16 మంది పేర్లు బయట పెడతా.. నువ్వు జూబ్లీహిల్స్ లో ఎక్కడ పడుకున్నావో, దుబాయిలో ఎక్కడ పడుకున్నావో, ఢిల్లీలో ఎక్కడ పడుకున్నావో నాకు అన్నీ తెలుసు.. నేను కాంగ్రెస్ పార్టీ నుంచే వచ్చాను. నీ స్టోరీలు అన్నీ నాకు తెలుసు. మిస్ వరల్డ్ పోటీదారుల ఫోన్లు కూడా ట్యాప్ చేయించారు. ఇవి ఆరోపణలు కాదు వాస్తవాలు' అని పాడి కౌశిక్ రెడ్డి సంలచన ఆరోపణలు చేశారు. 'ఆఖరికి నా భార్య ఫోన్ ను కూడా రేవంత్ రెడ్డి ట్యాప్ చేశాడని కౌశిక్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. భార్యభర్తల ఫోన్లు ట్యాప్ చేయించి వింటున్నాడని మండిపడ్డారు. ఈ మధ్య కాలంలో ఢిల్లీలో రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించాడని, అప్పుడు ఫోన్ ట్యాపింగ్ చేయడం కామన్ అని మాట్లాడారని గుర్తుచేశారు. ఫోన్ ట్యాపింగ్ చెయ్యడం కామన్ అని మాట్లాడిన రేవంత్ రెడ్డిపై ఈడీ, సీబీఐ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులతో పాటు సొంత మంత్రుల ఫోన్లను కూడా రేవంత్ రెడ్డి ట్యాప్ చేసి వింటున్నాడని ఆరోపించారు.

## సేవా స్ఫూర్తికి గౌరవం..

**మక్తల్ ,ఫ్లాష్ ఇండియా :** పోలీస్ స్టేషన్ అంటే కఠినత్వానికి మారుపేరు అన్న అభిప్రాయం మారిపోతోంది. మక్తల్ పోలీస్ స్టేషన్ లో ఓ హృద్యమైన సంఘటన అందరికీ ఆప్యాయతను గుర్తుచేసింది. ఏడుమాసాల గర్భంతో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ చైతన్యకు స్టేషన్ లోనే సీమంత వేడుక నిర్వహించి ఘనంగా సన్మానించారు.వివరాల్లోకి వెళితే.. మక్తల్ పోలీస్ స్టేషన్ లో సేవలందిస్తున్న కానిస్టేబుల్ చైతన్య ప్రస్తుతం ఏడో నెల గర్భవతిగా ఉండగా, డెలివరీకి సంబంధించి మెటర్నిటీ సెలవులకు వెళ్తోంది. ఈ సందర్భంగా శుక్రవారం సీఐ రామ్ లాల్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, మహిళా ఎస్సై రేవతి, స్టేషన్ సిబ్బందితో కలిసి ఆమెకు ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.చీరలు, పూలు, పండ్లు, తిండి వంటలతో ఆమెకు సంప్రదాయ పద్ధతిలో సీమంతం చేశారు. ఆ మహిళా కానిస్టేబుల్ ను అందరూ కుటుంబ సభ్యుల మాదిరిగా ధైర్యం చెప్పారు. పోలీసులు విధినిర్వహణలో బిజీగా కేసులతో హడావిడిగా ఉండే పోలీసు స్టేషన్ లో తాను పని చేసే పోలీసు స్టేషన్ లోనే తనకు ఉన్నతాధికారుల సమక్షంలో ఘనంగా సన్మానించడంతో భావోద్వేగానికి గురైన చైతన్య ఆనందబాష్పాలతో పోలీస్ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపింది.

# పేదవాడి ఎన్నో ఏళ్ల కల సాకారం అయింది



**కొత్తగూడెం ,ఫ్లాష్ ఇండియా :** కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను కొత్తగూడెం క్లబ్ లో పాల్వంచ కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న పేదవారి కల నేడు సాకారమైందన్నారు. గత ప్రభుత్వ కాలంలో రేషన్ కార్డుల పంపిణీ ఆగిపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ చేపట్టింది అని తెలిపారు.ఇప్పటివరకు కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో మొత్తం 4,633 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయగా 7,962 కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు జతపరచడం జరిగిందన్నారు. కొత్తగూడెం మండలంలో ప్రత్యేకంగా 1,733 కొత్త కార్డులు మంజూరు కాగా, 2,188 కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు చేర్చారు. ఇంకా దాదాపు 2,000 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, 600 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని చెప్పారు. పాల్వంచ మండల పరిధిలో నూతనంగా 1727 మరియు కుటుంబ సభ్యుల వివరాలు జతపరిచినవి 3584 కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు.గతంలో దొడ్డు బియ్యంతో పేదలకు ఇబ్బందిగా ఉండేదని, ఇప్పుడు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం నాణ్యతతో పాటు, వారి ఆకలిని తీర్చడమే కాక, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈ తరహా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టాలని కోరుతున్నాం, అని శాసనసభ్యులు అన్నారు.కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... కొత్తగూడెం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేశామని,తక్కువ సమయంలోనే దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి, మంజూరు ప్రక్రియ చేపట్టామన్నారు. అలాగే, కుటుంబ సభ్యుల వివరాలను కూడా సమగ్రంగా నవీకరణ చేశామని తెలిపారు. ప్రభుత్వం పేద వారి కోసం సరఫరా చేస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకొని వారు ఆర్థికంగా ముందుకెళ్లాలని కోరుకుంటున్నామన్నారు. ఇంకా ఎవరికైనా రేషన్ కార్డు మంజూరు కాకపోతే, వారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం శాసనసభ్యులకు కూనంనేని సాంబశివరావు మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారిని రుక్మిణి, సంబంధిత శాఖల అధికారులు, రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ఏ పనీ చేయలేదు కాబట్టే, చెప్పుకునే మొహం లేదు



**హైదరాబాద్ ,ఫ్లాష్ ఇండియా :** కేటీఆర్ ఏ పని చేయ లేదు కాబట్టే చెప్పుకునే మొహం లేదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ విమర్శించారు. ఆయనవన్నీ తుపాకి రాజన్న ముచ్చట్లు ఉంటాయని అన్నారు. ప్రభుత్వం ఏదైనా చేసిన పనులు చెప్పుకుంటుంద ని, చేసిన పనులు చెప్పుకోవడంలో త ప్పులేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట మీరు ఏనాడైనా నెరవేర్చేరా అని ప్రశ్నించారు. ఒక్క రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, కరెంట్ ఫ్రీ, ఉచిత బస్, నిరుద్యోగుల కు ఉద్యోగాలు ఎన్నడైనా ఇచ్చారా అని ప్ర శ్నించారు.ఇదివరకు కేసీఆర్ రాజ్యమే ఉన్నదని, మీరు సంక్షేమ పథకాలు అమలు చేస్తే ఎవరైనా వద్ద ని అన్నారా అంటూ నిలదీశారు. పేదవాళ్లకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, మీకెన్నడైనా పేదవాళ్లకు సన్న బియ్యం ఇవ్వాల నే ఆలోచన వచ్చిందా అని అడిగారు. ఈ రోజు పిలిచి మరీ రేషన్ కార్డు ఇచ్చి సన్న బియ్యం ఇస్తున్నామని చెప్పారు. అంతే కాకుండా పుష్కరాల లోపు ధర్మపురి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. భక్తుల కోసం మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రూ. 2 కోట్ల తో దుకాణాల సముదాయాన్ని, నాగయ్య దేవాలయాన్ని నిర్మిస్తామని అన్నారు. ఆలయ అభివృద్ధి పనుల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరలోనే మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తామని చెప్పారు.

## ఆర్టీసీ సిబ్బంది సమస్యలను పరిష్కరించండి...



**ఫ్లాష్ ఇండియా,మిర్యాలగూడ ప్రతినిధి:** టి.జి.యస్.ఆర్.టి.సి నల్లగొండ రీజియన్ లో పనిచేస్తున్న సిబ్బంది "ఐ" టిం ద్వారా ఎదుర్కొంటున్న పలు ఇబ్బందులను మెమోరాండంతో ఆర్ఎం కొణతం జాని రెడ్డి దృష్టికి రీజియన్ కమిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ సమస్యల ను తెలుసుకున్న ఆర్ఎం జానీ రెడ్డి వెంటనే స్పందించి సమస్యల పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ రీజియన్ కమిటీ అధ్యక్షులు కొర్ర లింగా నాయక్, కార్యనిర్వాహక అధ్యక్షుడు దాసరి వెంకటరత్నం,కార్యదర్శి కడియం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి..



**ఫ్లాష్ ఇండియా,మిర్యాలగూడ ప్రతినిధి:** మిర్యాలగూడ(యు) ప్రాజెక్ట్ పరిధిలో సీడీపీఓ మమత ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ అందరికీ ప్రాజెక్ట్ మీటింగ్ ను స్థానిక మిర్యాలగూడలోని వాసవి భవన్ నందు నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథులుగా డిడబ్ల్యూఓ కృష్ణవేణి,పోషన్ అభియాన్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ సతీష్ రావడం జరిగింది.ఈ సందర్భంగా డిడబ్ల్యుఓ కృష్ణవేణి మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రంలో లబ్ధిదారుల యొక్క నమోదును పెంచాలని,అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారంను అందరూ సద్వినియోగం చేసుకోవాలని,అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి నెల పిల్లల యొక్క కచ్చితమైన బరువులను గుర్తించి వారిలో సామ్,మామ్ పిల్లలను గుర్తించి వారి యొక్క తల్లులకు పౌష్టికాహారం గురించి తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గ్రామంలో బాల్య వివాహాలు,లైంగిక వేధింపులు జరగకుండా,అదేవిధంగా శిశు మరణాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని కోరారు.సీడీపీఓ మమత మాట్లాడుతూ నెల వారి అంగన్వాడీ టీచర్స్ నిర్వహించవలసిన కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ కి గల పోషన్ ట్రాకర్ యాప్ సాంకేతిక లోపాలు,సందేహాల పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ లు రాధిక, నాగమణి,లీలా కుమారి,పద్మ,వాణి,హేమాదేవి,మొహ్మద్ నజీమా బేగం,బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత లతో పాటు పలువురు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## నా జోలికొస్తే అడ్డంగా నరికేస్తా

**హైదరాబాద్ ,ఫ్లాష్ ఇండియా :** గ్రేటర్ హైదరాబాద్ నగర పాలక సంస్థ (జీహెచ్ ఎంసీ)లోని టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు చేపడుతున్నా.. మహానగరంలో అక్రమ నిర్మాణాలు మాత్రం భారీగా పెరిగిపోయాయి. వీటిపై టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. దీంతో జీహెచ్ ఎంసీ అధికారులు రంగంలోకి దిగి.. అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపుతూ చర్యలు చేపడుతున్నారు. తాజాగా బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 12లో ఒక వ్యక్తి రహదారిని అక్రమించి.. ప్రహరీ గోడ నిర్మిస్తున్నట్లు సర్కిల్ 18లోని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు ఫిర్యాదు అందింది.దీంతో సదర సర్కిల్ అధికారులు.. ఆ ప్రాంతానికి చేరుకుని.. ఆ స్థలం కొలతలు తీసేందుకు ప్రయత్నించారు. ఆ క్రమంలో వారిని స్థలం యజమాని అడ్డుకున్నారు. అంతేకాదు.. టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై ఆ వ్యక్తి వీరంగం చేశాడు. కారులో నుంచి కత్తి తీసి నరికేస్తానంటూ సిబ్బందిని బెదిరించాడు. దీంతో వారు ఫిలింనగర్ పోలీసులను ఆశ్రయించారు. దాంతో స్థలం యజమానిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే టౌన్ ప్లానింగ్ అధికారులను కత్తితో బెదిరిస్తున్న వ్యక్తి తాలుక వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది.మరోవైపు రోజురోజుకు హైదరాబాద్ మహానగరం విస్తరిస్తుంది. దీంతో అక్రమ నిర్మాణాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. అందుకు జీహెచ్ఎంసీ అధికారులు సైతం చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇది అక్రమ నిర్మాణదారులకు ఊతం ఇచ్చినట్లుగా ఉంటుంది. ఆ క్రమంలో వారు రెచ్చిపోతున్నారు. ఇంకోవైపు మూసీ నది పరివాహక ప్రాంతంలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కు పాదం మోపుతోంది. అదే రీతిలో జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది సైతం వ్యవహరించాలని నగర ప్రజలు కోరుతున్నారు.

## రూ.2 లక్షల లంచం..




**హైదరాబాద్ ,ఫ్లాష్ ఇండియా :** రాష్ట్రంలో ఏసీబీ అధికారులు దూకుడు ప్రదర్శిస్తున్నారు. తాజాగా రాజేంద్రనగర్ GHMC డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ ను అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఓ హోటల్ యజమాని నుంచి రూ.2 లక్షలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే.. ఇటీవల ఏసీబీ అధికారులు చాలా యాక్టీవ్ గా పనిచేస్తున్నారు. అవినీతి తిమింగలాలను ఏరి పారేస్తున్నారు. కొన్నిరోజుల క్రితమే ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఇరిగేషన్ శాఖ మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్సీ) మురళీధర్ రావును అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆయన్ను కోర్టు అనుమతితో కస్టడీలోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ క్రమంలోనే మరో భారీ అవినీతి తిమింగలం పట్టుబడటం హాట్ టాపిక్ గా మారింది.

# చేవెళ్లలో సాగు న్యాయ యాత్ర



**మొయినాబాద్,ఫ్లాష్ ఇండియా :** రైతు చట్టాలు రైతులకు తెలిసి ఉండాలి, భూమి గంగా ఉంటే మనిషి ఆరోగ్యంగా ఉంటాడు అని భూమి సునీల్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం 'సాగు న్యాయ యాత్ర' కార్యక్రమాన్ని అగ్రికల్చర్ ఆఫీసర్ శంకర్ లాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా భూమి సునీల్, మాజీ బుడన్ భూమి చైర్మన్ రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూమి సునీల్ మాట్లాడుతూ భూభారతి చట్టం గురించి ప్రతి రైతుకీ అవగాహన కలిగించాలి. దీని కోసం నేను మొత్తం తెలంగాణ రాష్ట్రం చుట్టూ తిరుగుతున్నాను.చట్టంలో ఏముంది అనేది రైతులకు వివరించాలి. రాష్ట్రంలో మొత్తం 174 రైతు చట్టాలు ఉన్నాయి. భూమి ఉన్న ప్రతి ఒక్కరికి రికార్డ్ ఉండాలి. మన భూభారతి చట్టం దేశంలోని 18 రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. ఇప్పటికే రెవెన్యూ అధికారులు గ్రామాలకు వెళ్లి సమస్యల పై ఫిర్యాదులు స్వీకరించారు. భూమి ఆరోగ్యంగా ఉంటే మనిషి ఆరోగ్యంగా ఉంటాడు. రసాయనాలు ఎక్కువ వాడకుండా పంటలు పండించాలి. అందరూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. భూమి ఉన్న ప్రతి ఒక్కరికి భూ ఆధార్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ రెడ్డి, దేవర వెంకట్ రెడ్డి, ఆగిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, పెంటయ్య గౌడ్, బేగరి రాములు, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శంకర్, టేకులపల్లి శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ సహా ఇద్దరు యువకులు అరెస్ట్

### వరంగల్‌లో రూ.25 లక్షల గంజాయి పట్టివేత..




**వరంగల్,ఫ్లాష్ ఇండియా :** ములుగు రోడ్డులోని నార్కోటెక్ పోలీస్ స్టేషన్ లో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సైదులు ఆధ్వర్యంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి రవాణా కేసు సంబంధిత వివరాలను వెల్లడించారు. ఈ కేసులో ముందుగా వరంగల్ నర్సంపేట రోడ్డులో విశ్వసనీయ సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా.. అందులో ఒకరు మైనర్ గా గుర్తించారు అధికారులు.అదుపులోకి తీసుకున్న నిందితులు ఒడిశా రాష్ట్రానికి చెందిన పండు అనే వ్యక్తి సుపారితో గంజాయి రవాణాకు పాల్పడినట్లు అంగీకరించారు. ఆ వ్యక్తి కోసం ప్రస్తుతం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు DSP సైదులు తెలిపారు. నిందితుల వద్ద నుండి 51.081 కేజీల గంజాయిను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ. 25,54,050గా అంచనా వేస్తున్నారు. గంజాయి రవాణాకు వినియోగించిన నంబర్ ప్లేట్ లేని పల్సర్ బైక్, రెండు మొబైల్ ఫోన్లు కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి. A1గా మైనర్ బాలుడు (17) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అల్లూరి సీతారామరాజు జిల్లా, డొంకరాయి గ్రామం వాసి కాగా, A2 గా మైలపల్లి మోహిత్ (19), కాకన్ రోడ్, డొంకరాయి గ్రామం, అల్లూరి సీతారామరాజు జిల్లా వాసిగా గుర్తించారు. ఈ కేసు ద్వారా గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు మరింత దృష్టిసారించినట్లు, రవాణాలో పాల్గొన్న ముఠాకు సంబంధించిన మిగతా వివరాల కోసం దర్యాప్తు కొనసాగుతోందని DSP సైదులు తెలిపారు.

## విద్యుత్ సమస్యలపై ఏర్పాటు చేసిన ఫోరంను వినియోగించుకున్న వినియోగదారులు..



**ఫ్లాష్ ఇండియా,మిర్యాలగూడ ప్రతినిధి:** విద్యుత్ వినియోగదారుల దీర్ఘకాలిక సమస్యలపై మిర్యాలగూడ విద్యుత్తు కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కోర్టు సిజిఎం మరియు మెంబర్ ఫైనాన్స్ సి.జి.ఆర్.ఎఫ్ - వన్ ఎస్ రామాంజ నాయక్, వెంకట.ఎన్.కె.కె. ఇండిపెండెంట్ మెంబర్ కన్జ్యూమర్ గ్రీవెన్స్ రెడ్రేసల్ ఫోరం-వన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యుత్ కోర్టు ఉద్దేశం విద్యుత్ వినియోగదారుల దీర్ఘకాలిక కరెంట్ సమస్యలు ఏవైతే ఉన్నాయో ఈ కోర్టు ద్వారా తెలియజేయడం వలన పరిష్కరిస్తున్నామని అన్నారు.అదే విధంగా మీ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సబ్ డివిజన్ కు ఒక సిఎస్సి కార్యాలయం ఉంటుంది,మీరు ఎటువంటి విద్యుత్తు సమస్యలు వచ్చినా ఫిర్యాదులు చేయవచ్చని,వీలైతే మా ఫోరమ్ కు మెయిల్ ద్వారా కూడా తెలియచేస్తే మేము పరిష్కరిస్తామని తెలియజేశారు.ఈరోజు రైతులు కరెంటు వినియోగదారులు భారీ ఎత్తున వచ్చి దరఖాస్తులు చేసుకోవడం వలన సరైన పరిష్కార మార్గం చూపుతోందని, ఇందుకు సహకరించిన విద్యుత్ ఉద్యోగులకు మరియు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ ఎం.శ్రీనివాస చారి,ఏ.డి.ఈ లు తిరుపతయ్య కోడి రెక్క రవికుమార్,అకౌంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు,రవీందర్ రెడ్డి. ఏఈలు రవీందర్ రెడ్డి, బాలు,శ్రీనివాస్,అమర్ సింగ్,శరత్ కుమార్,మణిదీప్,మహేష్,నాగ రాజ్, హ బీబ్, పాండుర ంగ , తోట వెంకటేశ్వర్లు,విజయ్ కుమార్, ఉపేందర్,శ్రీనివాస్,షఫీ,సబ్ ఇంజనీర్ నవీన్ రెడ్డి,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మారం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న యువకులు అరెస్ట్



**ముస్తాబాద్ ,ఫ్లాష్ ఇండియా :** మండలంలోని గూడెం గ్రామ శివారులో రహస్యంగా గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ముస్తాబాద్ ఎస్సై గణేష్ కు వచ్చిన సమాచారం మేరకు, గూడెం గ్రామానికి చెందిన సూర అజయ్, సూర ప్రదీప్ లు గంజాయి కొనుగోలు చేసి, దాన్ని గంజాయి సేవించే వారికి తరచుగా అమ్ముతూ వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారు.గురువారం పెద్దమ్మ దేవాలయం సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఈ ఇద్దరిని గమనించిన పోలీసులు, తక్షణమే అక్కడికి చేరుకొని తనిఖీలు నిర్వహించారు. వారి వద్ద 109 గ్రాముల గంజాయి ఉండటాన్ని గుర్తించి, దాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరినీ పోలీస్ స్టేషన్ కు తరలించారు.తదుపరి విచారణ అనంతరం నిందితులను శుక్రవారం రిమాండ్ కు తరలించినట్లు ముస్తాబాద్ సీఐ మొగిలి తెలిపారు. మండలంలో నిషేధిత గంజాయిని కొనుగోలు, విక్రయాలు, సేవనకు పాల్పడిన వారు కఠిన శిక్షలు ఎదుర్కోవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. యువత ఇలాంటి అలవాట్లను దూరంగా ఉంచుకోవాలని సూచించారు.

## ఫైనల్‌కు హంపి..



మహిళల ఫిడే వరల్డ్ కప్ ను తొలిసారిగా భారత గ్రాండ్ మాస్టర్ సొంతం కావడం లాంఛనమే. భారత గ్రాండ్ మాస్టర్లు కోనేరు హంపి, దివ్య దేశ్ ముఖ్ లలో ఒకరు విజేతగా నిలబోతున్నారు. జార్జియాలో జరుగుతున్న టోర్నీలో ఇప్పటికే దివ్య దేశ్ ముఖ్ ఫైనల్ కు చేరుకుంది. తాజాగా కోనేరు హంపి కూడా ఫైనల్ లో అడుగు పెట్టింది. గురువారం ముగిసిన సెమీస్ లో హంపి 5-3తేడాతో చైనాకు చెందిన లీ టింగ్జీపై విజయం సాధించింది. 8 గేములపాటు ఆసక్తికరంగా సాగిన మ్యాచ్ లో చివరికి హంపినే విజయం వరించింది. తొలి రెండు క్లాసికల్ గేములు డ్రాగా ముగియడంతో మ్యాచ్ టై బ్రేకర్స్ కు వెళ్లింది. అక్కడ కూడా త్వరగా ఎవరూ ఓటమిని అంగీకరించలేదు. తొలి రెండు టై బ్రేకర్స్ లో కూడా పాయింట్స్ పంచుకున్నారు. కానీ, మూడో ర్యాపిడ్ గేములో చైనా గ్రాండ్ మాస్టర్ గెలిచి 3-2తో ఆధిక్యంలోకి వెళ్లింది. కానీ, ఆ తర్వాత హంపి పుంజుకుంది. వరుసగా మూడు ర్యాపిడ్ గేము లను నెగ్గి విజేతగా నిలిచింది. ఈ నెల 26, 27, 28 తేదీల్లో హంపి, దివ్య మధ్య ఫైనల్ జరగనుంది. ఇప్పటివరకు మహిళల ఫిడే వరల్డ్ కప్ ను భారత గ్రాండ్ మాస్టర్ గెలవలేదు. ఈ సారి హంపి, దివ్యలలో ఒకరు చరిత్ర తిరగరాయ నున్నారు.

# సింధుకు ఉన్నతి షాక్




యువ షట్లర్ ఉన్నతి హుడా పెను సంచలనం సృష్టించింది. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధును చిత్తు చేయడం ద్వారా తన కెరీర్ లో అతి పెద్ద విజయం సాధించింది. చైనా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఇందుకు వేదికైంది. ఇక..సాత్విక్ జోడీ కూడా క్వార్టర్ ఫైనల్ చేరగా, హెచ్ ఎ్స ప్రణయ్ ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించాడు. గురువారం జరిగిన ప్రీక్వార్టర్ ఫైనల్లో 17 ఏళ్ల ఉన్నతి ఒక గేమ్ కోల్పోయినా వదలకుండా పోరాడి 21-16, 19-21, 21-13తో సింధును ఇంటిదారి పట్టించింది. ఓ అంతర్జాతీయ టోర్నమెంట్ లో సహచర భారత క్రీడాకారిణి చేతిలో ఓడిపోవడం ఏడేళ్లలో సింధుకిదే తొలిసారి. హుడా క్వార్టర్ ఫైనల్లో జపాన్ కు చెందిన మూడో సీడ్ అకానె యమగూచిని ఢీకొంటుంది. పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్ /చిరాగ్ షెట్టి 21-19, 21-19తో ఎనిమిదో సీడ్ ఇండోనేసియా జంట లియో రోలీ/బగాస్ మౌలానాపై గెలుపొంది రౌండ్ -8కి చేరింది. సింగిల్స్ రెండో రౌండ్ లో ప్రణయ్ 21-18, 15-21, 8-21 ఆరో సీడ్ చౌ టీన్ చెన్ (తైపీ) చేతిలో పోరాడి ఓడాడు.

# కేఎల్ రాహుల్ ఎమోషనల్!



టీమిండియా బ్యాటర్ కరుణ్ నాయర్ కు చేదు అనుభవం మిగిలంది. దాదాపు 8 ఏళ్ల తర్వాత భారత జట్టులోకి వచ్చిన అతడు ఇంగ్లాండ్ తో జరిగే సిరీస్ లో సత్తా చాటలేక పోయాడు. ఇంగ్లండ్ తో లీడ్స్ లో జరిగిన తొలి టెస్టులోని మొదటి ఇన్నింగ్స్ లో డకౌట్ అయి తీవ్ర నిరాశపరిచాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ లో కేవలం 20 పరుగులు మాత్రమే చేశాడు.. అలాగే, ఎడ్జ్ బాస్టన్ లో జరిగిన రెండో టెస్టులో వరుసగా 31, 26 రన్స్ మాత్రమే చేశాడు. లార్డ్స్ టెస్టులోని తొలి ఇన్నింగ్స్ లో కాస్త ఫర్వాలేదనిపించిన కరుణ్.. రెండో ఇన్నింగ్స్ లో మళ్లీ పాత కథే పునరావృతం చేశాడు. కేవలం 14 పరుగులే చేసి పెవిలియన్ బాట పట్టాడు. ఈ నేపథ్యంలో అతడి ఆట తీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇప్పటికే మూడుసార్లు ఛాన్సులు ఇచ్చినా కరుణ్ తనను తాను నిరూపించుకోలేక పోయాడు.. ఇకపై అతడి స్థానంలో సాయి సుదర్శన్ కు అవకాశం ఇవ్వాలనే డిమాండ్లు వచ్చాయి.దీంతో నాలుగో టెస్టులో కరుణ్ నాయర్ పై టీమిండియా యాజమాన్యం వేటు వేసి.. సాయి సుదర్శన్ ను రంగంలోకి దించింది. మాంచెస్టర్ మ్యాచ్ లో తనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న ఈ లెఫ్టాండర్ బ్యాటర్ .. 151 బంతులు ఎదుర్కొని 61 పరుగులు చేశాడు. ఒకవేళ సుదర్శన్ ఇలాగే అద్భుత ప్రదర్శనలతో ఆకట్టుకుంటే.. కరుణ్ నాయర్ కు చెక్ పడినట్లే. ఈ నేపథ్యంలో కరుణ్ నాయర్ కు సంబంధించిన ఓ ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. బ్లూ జెర్సీ వేసుకున్న కరుణ్ నాయర్ ఏడుస్తున్నట్లుగా అందులో కనబడుతుంది. ఇక, కరుణ్ ను అతడి చిన్ననాటి స్నేహితుడు కేఎల్ రాహుల్ ఓదారుస్తున్నట్లుగా కనిపిస్తుంది. ఇది చూసిన అభిమానులు కరుణ్ నాయర్ రిటైర్మెంట్ ప్రకటించబోతున్నాడా? అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# యశ్ దయాళ్‌పై పోక్సో కేసు నమోదు!




రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఫాస్ట్ బౌలర్ యశ్ దయాళ్ పై మరో కేసు నమోదైంది. క్రికెట్ లో అద్భుత కెరీర్ చూపిస్తానని నమ్మించి.. రెండేళ్లుగా యశ్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని జైపూర్ కు చెందిన ఓ యువతి ఆరోపణలు చేసింది. యువతి ఫిర్యాదు మేరకు జైపూర్ పోలీసులు యశ్ దయాళ్ పై పోక్సో కేసు నమోదు చేశారు. ఇటీవల ఘజియాబాద్ కు చెందిన ఒక అమ్మాయి ఆర్సీబీ ఆటగాడిపై ఫిర్యాదు చేసింది. వివాహం పేరుతో యశ్ తనను లైంగికంగా వాడుకున్నాడని ఆరోపించింది.'ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా జైపూర్ లో తొలిసారి యశ్ దయాళ్ ను కలిశా. క్రికెట్ కెరీర్ గురించి మాట్లాడుదామని సీతాపురలోని ఓ హోటల్ కు నన్ను పిలిచి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆపై నన్ను బ్లాక్ మెయిల్ చేస్తూ.. రెండేళ్ల పాటు పలుమార్లు అత్యాచారం చేశాడు. మంచి క్రికెట్ కెరీర్ చూపిస్తానంటూ యశ్ నన్ను మోసం చేశాడు' అని జైపూర్ యువతి తన ఫిర్యాదులో పేర్కొంది. మొదటిసారి అత్యాచారానికి గురైనప్పుడు ఆమె మైనర్. అమ్మాయి వయసు 17 ఏళ్లు కావడంతో.. పోక్సో చట్టం కింద దయాళ్ పై జైపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. గాజియాబాద్ యువతి కేసు విషయంలో అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించగా.. అరెస్టుపై స్టే విదించిన విషయం తెలిసిందే.యశ్ దయాళ్ ఐపీఎల్ 2022లో గుజరాత్ టైటాన్స్ తరపున ఎంట్రీ ఇచ్చాడు. 2024 నుండి ఆర్సీబీలో భాగంగా ఉన్నాడు. ఆర్సీబీ ఐపీఎల్ 2025లో టైటిల్ ను గెలవడంతో యశ్ ముఖ్యపాత్ర పోషించాడు. 13 వికెట్లు పడగొట్టి జట్టుకు తన సహకారం అందించాడు. అతడికి ఇది రెండో ఐపీఎల్ టైటిల్. 2022లో గుజరాత్ టైటాన్స్ టైటిల్ గెలిచిన జట్టులో యశ్ సభ్యుడు. ఇప్పటివరకు 43 ఐపీఎల్ మ్యాచులు ఆడిన అతడు 41 వికెట్స్ పడగొట్టాడు.

# పంత్ స్థానంలో తమిళనాడు కీపర్



ఇంగ్లండ్ తో సిరీస్ లో టీమిండియాకు భారీ ఎదురు దెబ్బతగిలింది. గాయపడిన రిషబ్ పంత్ ఇక నాలుగో టెస్టులో కీపింగ్ చేయడు. గాయమైనప్పటికీ జట్టు కోసం పంత్ రెండో రోజు బ్యాటింగ్ కు వచ్చాడు. మొదటి రోజు 37 పరుగుల వద్ద రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగిన అతడు.. రెండోరోజు బ్యాటింగ్ కు వచ్చి 54 పరుగుల వద్ద అవుట్ అయ్యాడు. గాయమైన పాదానికి మూన్ బూట్ (ఆర్థోపెడిక్ బూట్ ) ధరించి వచ్చిన పంత్ అసౌకర్యంగా కనిపించాడు. ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయాడు. తీవ్ర గాయమైనా జట్టు కోసం బ్యాటింగ్ చేసిన పంత్ పై ప్రశంసలు కురుస్తున్నాయి.అయితే రిషబ్ పంత్ ఐదవ టెస్టుకు దూరం కానున్నాడు. బీసీసీఐ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు కానీ.. జరిగేది ఇదే. పంత్ పాదంలో చీలిక వచ్చినట్లు స్కానింగ్ లో తేలిందని తెలుస్తోంది. గాయం నుంచి కోలుకోవడానికి కనీసం ఆరు వారాల విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారట. ఇక పంత్ సిరీస్ లో ఆడే అవకాశం లేకపోవడంతో బీసీసీఐ సెలక్టర్లు ముందు జాగ్రత్త చర్యగా ఐదవ టెస్టు కోసం తమిళనాడు కీపర్ నారాయణ్ జగదీశన్ ను ఎంపిక చేయనున్నట్లు సమాచారం. జగదీశన్ 52 ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ల్లో 47.50 సగటుతో 3373 రన్స్ చేశాడు. గత రంజీ సీజన్ లో674 పరుగులు బాదాడు. పంత్ స్థానంలో టీమిండియా ఆటగాడు ఇషాన్ కిషన్ ను ఎంపిక చేస్తారని ముందుగా భావించారు. ఇషాన్ కూడా గాయంతో బాధపడుతుండడంతో జగదీశన్ కు కలిసొచ్చింది.నాలుగో టెస్టులో రెండో రోజు ఆట ముగిసేసమయానికి ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో 2 వికెట్ల నష్టానికి 225 పరుగులు చేసింది. ఓపెనర్లు బెన్ డకెట్ (94; 100 బంతుల్లో 13×4), జాక్ క్రాలీ (84; 113 బంతుల్లో 13×4, 1×6)లు ధాటిగా ఆడారు. క్రీజులో రూట్ (11), పోప్ (20) ఉన్నారు. అంతకుముందు ఓవర్ నైట్ స్కోరు 264/4తో మొదటి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ 358 పరుగులకు ఆలౌటైంది. ఇక మూడో రోజులో భారత్ బౌలర్లు చెలరేగే దానిపైనే మ్యాచ్ ఫలితం ఆధారపడి ఉంది. జస్ప్రీత్ బుమ్రా జట్టును ఆదుకుంటాడో చూడాలి.

# బిజినెస్

## సూచీలకు భారీ నష్టాలు..




అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు దేశీయ సూచీలపై నెగిటివ్ ప్రభావం చూపించాయి. యూకే-భారత్ ల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరినప్పటికీ అంతార్జాతీయంగా నెలకొన్న పరిణామాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో ఈ వారాన్ని సూచీలు నష్టాలతో ముగించాయి. సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాలను చవిచూశాయి. స్మాల్, మిడ్ క్యాప్ ఇండెక్స్ లు కూడా భారీగా నష్టాలను మూటగట్టుకున్నాయి.గురువారం ముగింపు (82, 184)తో పోల్చుకుంటే శుక్రవారం ఉదయం నష్టాలతోనే మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు వెల్లువెత్తడంతో నష్టాలు మరింత పెరిగాయి. చివరకు సెన్సెక్స్ 721 పాయింట్ల నష్టంతో 81, 463 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 225 పాయింట్ల నష్టంతో 24, 837 వద్ద రోజును ముగించింది.సెన్సెక్స్‌లో ఐఈఎక్స్, ఫియోనిక్స్ మిల్స్, సిప్లా, టొరెంట్ ఫార్మా, ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ షేర్లు లాభాలు ఆర్జించాయి. ఏపీఎల్ అపోలో, యూనియన్ బ్యాంక్, కేఫిన్ టెక్నాలజీస్, హిందుస్తాన్ కాఫర్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 951 పాయింట్లు కోల్పోయింది. బ్యాంక్ నిఫ్టీ 537 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.52గా ఉంది.

## యూకే-ఇండియా డీల్..





భారత్, యునైటెడ్ కింగ్ డమ్ మధ్య వాణిజ్య ఒప్పందం లిక్కర్ రంగంలోని స్టాక్స్ పై ప్రతికూల ప్రభావాన్ని చూపించింది. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల ప్రముఖ మద్యం కంపెనీల షేర్లు పడిపోయాయి. ఈ ఒప్పందంలో స్కాచ్, విస్కీ, జిన్ పై దిగుమతి సుంకాలను గణనీయంగా తగ్గించడం వల్ల మార్కెట్ లో ధరల పోటీ పెరిగే అవకాశంతో పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించారు.ఈ వాణిజ్య ఒప్పందం ప్రకారం.. ప్రస్తుతం 150% దిగుమతి సుంకం ఉన్న స్కాచ్, జిన్ పై మొదటగా 75%కు తగ్గింపు చేయనున్నారు. ఆ తర్వాత దశలవారీగా 10 సంవత్సరాల్లో 40%కి తగ్గింపు చేయనున్నారు. దీనితో భారీగా దిగుమతి మద్యం ధరలు తగ్గనున్నాయి. ఇలా సుంకాలు తగ్గించడంతో అంతర్జాతీయ బ్రాండ్లు జానీ వాకెర్, చివాస్ రీగల్, బాలంటైన్ లాంటి వాటికి లాభదాయకంగా మారనుంది. ఈ నేపథ్యంలో ఒక్కో బాటిల్ కు 100 నుంచి 300 రూపాయలు వరకూ తగ్గొచ్చని అంచనా వేస్తున్నారు. అయితే, ఇక్కడ మరొక కీలకమైన అంశం ఏమిటంటే.. మద్యం ధరలపై రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రణ ఉంటుంది. ఎక్సైజ్ డ్యూటీలు, ఎక్స్-డిస్టిలరీ ప్రైసింగ్ లాంటి అంశాలు రాష్ట్ర ఆదాయానికి ప్రధాన వనరులు కావడంతో ఈ ఒప్పంద ప్రభావం వినియోగదారులకు పూర్తిగా చేరకపోవచ్చు.భారతదేశం గత దశాబ్దంలో జరిగిన తొలి అతిపెద్ద FTA అయినప్పటికీ, మద్యం రంగంపై దీని తక్షణ ప్రభావం పడేలా కనిపిస్తోంది. ఇది ఒకదానిపై మౌలిక ప్రభావం చూపకపోవచ్చు కానీ.. ప్రీమియం బ్రాండ్ల పోటీ దేశీయ కంపెనీలకు మానిటరీ, మార్కెట్ భాగస్వామ్యంలో సమస్యలు తలెత్తించే అవకాశముందని నిపుణులు అంటున్నారు. ఈ తాజా ఒప్పంద వల్ల Radico Khaitan షేరు ధర 1.69% మేర పడిపోయింది. అదే విధంగా, Tilaknagar Industries షేర్లు 2.09% నష్టపోయాయి. ప్రముఖ బ్రాండ్ అయిన United Spirits షేరు ధర కూడా 0.69% మేర తగ్గింది. ఈ పతనాలు భారత్-యూకే మధ్య కుదిరిన FTA ఒప్పంద ప్రభావాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అయితే భారత బ్రేవెర్స్ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్ వినోద్ గిరి మాట్లాడుతూ.. ప్రస్తుత ధర తగ్గింపులు తాత్కాలికంగానో, పరిమితంగానో ఉండొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

## బిలియనీర్‌గా మారిన సుందర్ పిచాయ్



గూగుల్ మాతృసంస్థ ఆల్ఫబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ మరో ఘనత సాధించారు. ఇటీవల ఆయన సంపద విలువ 1.1 బిలియన్ల డాలర్లకు చేరుకుంది. బ్లూమ్ బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ లో ఈ వివరాలు వెల్లడయ్యాయి. ఆల్ఫబెట్ సంస్థ షేర్లు దూసుకుపోవడంతో సుందర్ పిచాయ్ సంపద విలువ కూడా అదే స్థాయిలో పెరిగింది.2023 నుంచి ఆల్ఫబెట్ సంస్థ షేర్లు లాభాల బాటలోనే పయనిస్తున్నాయి. ఫలితంగా కంపెనీ మార్కెట్ విలువ 1 ట్రిలియన్ డాలర్ల మార్కును దాటింది. ఈ వ్యవధిలో ఇన్వెస్టర్లకు 120 శాతం మేర లాభాలు వచ్చాయి. ప్రస్తుతం ఆల్ఫబెట్ షేర్లు జీవితకాల గరిష్ఠం వద్ద ట్రేడవుతున్నాయి. ఫలితంగా సంస్థకు చెందిన ఉన్నతాధికారుల ఆస్తుల విలువ కూడా ఇదే స్థాయిలో పెరిగింది. ఈ క్రమంలో బిలియన్ డాలర్ల పైచిలుకు సంపద కలిగిన అతికొద్ది మంది నాన్ ఫౌండర్ టెక్ సీఈఓల్లో సుందర్ పిచాయ్ కూడా ఒకరిగా నిలిచారు.గురువారం త్రైమాసిక ఫలితాలు వెలువడిన తరువాత కంపెనీ షేర్లు 4.1 శాతం వరకూ పెరిగాయి. ఎనలిస్టుల అంచనాలకు మించి షేరు ధర దూసుకుపోయింది. ఇక పిచాయ్‌కు ఆల్ఫబెట్‌లో 0.02 శాతం వాటా ఉంది. ఈ వాటా మార్కెట్ విలువ 440 మిలియన్ డాలర్లు. అంతేకాకుండా, గత పదేళ్లల్లో ఆయన 650 మిలియన్ డాలర్ల విలువైన ఆల్ఫబెట్ షేర్‌లను విక్రయించారు. ఈ షేర్లను కూడా పిచాయ్ తన వద్ద పెట్టుకుని ఉంటే ఆయన సంపద విలువ 2.5 బిలియన్‌లకు చేరుకుని ఉండేదని బ్లూమ్‌బర్గ్ అంచనా వేసింది.సుందర్ పిచాయ్ తమిళనాడులో జన్మించిన విషయం తెలిసిందే. 1993లో ఆయన స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ స్కాలర్‌షిప్‌తో అమెరికాకు వెళ్లారు. 2004లో గూగుల్‌లో చేరిన ఆయన ఆ తరువాత అంచలంచెలుగా ఎదుగుతూ సీఈఓ స్థాయికి చేరుకున్నారు. ముఖ్యంగా క్రోమ్ బ్రౌజర్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. యాండ్రాయిడ్ విభాగానికి కూడా నేతృత్వం వహించారు. 2015లో గూగుల్ సీఈఓగా ఎంపికయ్యారు. ఆ తరువాత ఆల్ఫబెట్‌కు సీఈఓగా మరో మెట్టు ఎక్కారు. ఇక పిచాయ్ సారథ్యంలో సంస్థ ప్రస్తుతం ఏఐపై దృష్టిసారించింది. గతేడాది ఏఐపై గూగుల్ ఏకంగా 50 బిలియన్ డాలర్లను పెట్టుబడులుగా పెట్టింది.

## మళ్లీ లేఆఫ్స్‌కు సిద్ధమవుతున్న ఇంటెల్..




ప్రముఖ చిప్ మేకర్ ఇంటెల్ భారీగా లేఆఫ్స్ కు సిద్ధమవుతోంది. ఈ మారు ఏకంగా 25 వేల మందిని తొలగించేందుకు సిద్ధమవుతున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఏప్రిల్ 2025 నుంచి ఇప్పటివరకూ ఇంటెల్ 15 శాతం మంది (15 వేలు) ఉద్యోగులను తొలగించింది. గతేడాది కూడా 15 వేల మంది ఉద్యోగులను సాగనంపింది. ఇక లేఆఫ్స్ తప్పవని ఇంటెల్ ఇటీవల రెండో త్రైమాసిక ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా ప్రకటించింది.సంస్థ క్లిష్టపరిస్థితుల్లో ఉన్న విషయాన్ని సీఈఓ లిప్ బూ టాన్ ఉద్యోగులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. సంస్థలో కార్యకలాపాలు మరింత సులభతరం చేసేందుకు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి దశలో బాధ్యతాయుత వైఖరిని పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు.ఈ నేపథ్యంలో ఇంటెల్ ఖర్చులను తగ్గించుకునేందుకు పలు చర్యలు చేపడుతోంది. జర్మనీ, పోలాండ్‌లో కొత్త ఫ్యాక్టరీ నిర్మాణాల ప్రణాళికలను పక్కన పెట్టింది. అమెరికాలోని ఓహాయో రాష్ట్రంలో మొదలెట్టిన నిర్మాణాల కార్యకలాపాలు కూడా మందకొడిగా సాగుతున్నాయి. మరోవైపు, కోస్టారికాలోని కార్యకలాపాలను మలేషియా, వియత్నాంలకు బదిలీ చేసింది. నిర్వహణ ఖర్చులు తగ్గించుకుని, ఉత్పాదకత పెంచేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్టు ఇంటెల్ పేర్కొంది.ఈ ఏడాది వార్షిక నిర్వహణ ఖర్చులను 17 బిలియన్ డాలర్లకు తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నట్టు సంస్థ ఏప్రిల్‌లో పేర్కొంది. వచ్చే ఏడాదికి ఖర్చులను 16 బలియన్ డాలర్లకు తగ్గిస్తామని వెల్లడించింది. ఈ దిశగా మంచి పురోగతి సాధిస్తున్నట్టు కూడా ఇంటెల్ గురువారం పేర్కొంది.ఇటీవల వెల్లడించిన త్రైమాసిక ఫలితాల్లో ఇంటెల్ 2.9 బిలియన్ డాలర్ల నష్టాలు చవిచూసింది. ఆదాయం మాత్రం 12.9 బిలియన్ డాలర్ల వద్దే ఉండిపోయింది. అయితే, ఈ త్రైమాసికంలో ఆదాయం 13.6 బిలియన్ డాలర్ల వరకూ ఉండొచ్చని సంస్థ అంచనా వేస్తోంది.

## పడిపోయిన బంగారం ధరలు..!



ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా మహిళలు బంగారు అభరణాలు ధరిస్తారు. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లోని మహిళలందరూ బంగారానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. అనేక రకాల డిజైన్లతో లక్షల్లో విలువ చేసే కమ్మలు, నెక్లెస్లు, బ్యాంగిల్స్ వంటివి కొనుగోలు చేస్తుంటారు. ఆడవాళ్లకు ప్రతిరోజూ షాపింగ్ చేసిన బోర్ కొట్టదనడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పవచ్చు. కాగా గోల్డ్ రేట్లు ఎప్పుడెప్పుడు తగ్గుతాయా? అంటూ మహిళలు వేయి కళ్లతో ఎదురుచూస్తుంటారు. కాస్త పసిడి ధరలు తగ్గుముఖం పట్టగానే బంగారం షాపుల్లో ఎగబడుతారు.అయితే ఇటీవల బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ రేట్లతో మహిళల్లో ఓసారి ఉత్సాహం నెలకొనగా... మరోసారి నిరాశకు గురవుతుంటారు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో బంగారం రేట్లు భారీగా పెరుగుతున్నాయి. కొంచెం తగ్గగానే డబుల్, త్రిబుల్ ధర పెరుగుతుంది. ఇవాళ గోల్డ్ తగ్గింది.నిన్న 22 క్యారెట్లు.. 10 గ్రాముల బంగారం రూ. 92, 550 ఉండగా.. నేడు రూ. 450 తగ్గి.. రూ. 92, 100 గా ఉంది. ఇక నిన్న 24 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ. 1,00,970 గా ఉంది. నేడు రూ. 490 తగ్గి రూ. 1, 00 480 గా ఉంది. కాగా ఈ నేపథ్యంలో నిన్నటి ధరతో పోలిస్తే ఇవాళ పసిడి ధరల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.

# నాకెంతో గర్వంగా ఉంది



బాలీవుడ్ డైరెక్టర్ మోహిత్ సూరి తెరకెక్కించిన లేటెస్ట్ మూవీ 'సైయారా'. ఇందులో అహాన్ పాండే, అనీత్ పెద్ద హీరోహీరోయిన్లుగా నటించారు. ఈ సినిమా జులై 18న విడుదలై భారీ విజయాన్ని అందుకుంది. ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు సినీ సెలబ్రిటీలను సైతం ఫిదా అయ్యేలా చేస్తుంది. అంతేకాకుండా బాక్సాఫీసును షేక్ చేస్తూ భారీ కలెక్షన్లు రాబడుతూ పలు రికార్డులు క్రియేట్ చేస్తోంది. ఈక్రమంలో.. తాజాగా, 'సైయారా' తెరకెక్కించిన డైరెక్టర్ మోహిత్ సూరి ఇన్ స్టాగ్రామ్ ద్వారా బాలీవుడ్ డైరెక్టర్ మోహిత్ సూరి తెరకెక్కించిన లేటెస్ట్ మూవీ 'సైయారా'. ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. ''సైయారాను నమ్మిన మొదటి వ్యక్తి సందీప్ రెడ్డి వంగా బహిరంగంగా దీనికి మద్దతు ఇచ్చి పోస్ట్ పెట్టింది కూడా ఆయనే.నేను ఎంతో ఆరాధించే డైరెక్టర్. అతని కథలను తెరకెక్కించే విధానమంటే నాకెంతో ఇష్టం. ఆయన నుంచే స్ఫూర్తి పొందుతున్నాను. ఏ విషయాన్నైనా నిర్భయంగా చెబుతారు. దాన్ని నేను గౌరవిస్తాను. ప్రజల హృదయాలను హత్తుకునేలా సినిమాలు తీస్తారు. అందుకే ఆయన కథలకు అందరూ కనెక్ట్ అవుతారు. మీలాంటి వారి అడుగుజాడల్లో నడవడం నాకెంతో గర్వంగా ఉంది. ఎప్పటికీ మీకు అభిమానినే'' అని రాసుకొచ్చారు. అంతేకాకుండా ఫొటోను కూడా షేర్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. అది చూసిన నెటిజన్లు అస్సలు ఊహించ లేదని కామెంట్లు చేస్తున్నారు.



## డోస్ పెంచేసిన బేబమ్మ ..

ప్రస్తుతం అక్కడ ఎల్.ఐ.కె, జినీ సినిమాలు చేస్తుంది. ఈ రెండు సినిమాల పై ఆమె చాలా హోప్స్ పెట్టుకుంది. టాలీవుడ్ లో మళ్లీ తన మార్క్ చూపించాలంటే, ఈ సినిమాల సక్సెస్ చాలా ఇంపార్టెంట్. ప్రస్తుతం టాలీవుడ్ డైరెక్టర్లు న్యూ ఫేస్ లను ఎక్కువగా ఇంపార్టేన్స్ ఇస్తున్న సమయంలో, కృతి శెట్టి మళ్లీ గట్టిగా రీ ఎంట్రీ ఇవ్వాలంటే, కంటెంట్ బేస్డ్ సినిమా లేదా.. పవర్ ఫుల్ పాత్రతో రీబౌండ్ కావాల్సిందే. తమిళ సినిమాల్లోని ఆమె పనితీరు బాగుంటే, టాలీవుడ్ కి తిరిగి రావడం పెద్ద విషయమేమీ కాదు.అంటే కోలీవుడ్ లో ఆమె చేసిన ఈ కొత్త ప్రయత్నం ఆమె ఫేట్ ని మళ్లీ ఎత్తుకు తీసుకెళ్తుందా లేదా అన్నది.అందుకే ఇంతకు ముందు గ్లామర్ షో విషయంలో రిజర్వ్డ్ గా ఉండే కృతి.. ఇప్పుడు మాత్రం ఫుల్ రెచ్చిపోయి ఫోటోషూట్ లలో కొత్త లుక్ లతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సినిమాల ఛాన్సులు తగ్గినా, అభిమానుల్లోనూ, ట్రెండ్ లోనూ తన ప్రెజెన్స్ ని కొనసాగించేందుకు ఆమె ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోంది.

# క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తాను..



మలయాళ హీరో ఫహాద్ ఫాజిల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. వివిధ భాషల్లో నటించిన ఆయన ఫుల్ పాపులారిటీ దక్కించుకున్నారు. హీరోగా, నిర్మాతగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా వర్క్ చేస్తూ ఫుల్ బిజీ బిజీ లైఫ్ లీడ్ చేస్తున్నారు. ఇక తెలుగులో పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప'లో విలన్ పాత్రలో నటించి విపరీతమైన క్రేజ్ ను దక్కించుకున్నారు. ఇక ఇటీవల ఫహాద్ 'మారీశన్' కామెడీ థ్రిల్లర్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన షాకింగ్ కామెంట్స్ చేశారు. ''నాకు చాలా ఇష్టమైన ప్రదేశం బార్సీలోనా. నన్ను బిగ్ స్క్రీన్ పై ఒక చాల్లే చూడలేక పోతున్నాం అని ప్రేక్షకులు అనుకున్న రోజు అక్కడికి వెళ్లి స్థిరపడతాను.ప్రజలను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తీసుకువెళ్తా. జనాలను గమ్యస్థానాలను తీసుకువెళ్లడం కంటే మంచి విషయం ఏముంటుంది. అది నా దృష్టిలో చాలా గొప్ప పనిగా భావిస్తాను. డ్రైవింగ్ అంటే నాకు చాలా ఇష్టం. అది నాకు ఎప్పుడూ బోర్ కొట్టదు. కాబట్టి రిటైర్ అయిన తర్వాత స్పెయిన్ లోని బార్సీలోనాకు వెళ్లి ఐబర్ డ్రైవర్ గా వర్క్ చేస్తాను. అక్కడి ప్రాంతాలన్నింటినీ చుట్టేస్తూ ప్రజలను తిప్పుతుంటాను. ఈ విషయం నా భార్య నజ్రియాకు కూడా చెప్తాను. ఆమె దానికి అంగీకరించింది. నాతో పాటు ఉండటానికి'' అని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు షాక్ అవుతున్నారు.

# ఆకట్టుకుంటోన్న యాక్షన్ సీన్స్-బీజీఎం





వార్ 2 2025లో హిందీలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ సినిమా యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ పై ఆదిత్య చోప్రా నిర్మించిన వార్ 2 సినిమా కోసం ప్రేక్షకులు ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించగా.. ప్రముఖ హీరోలైన హృతిక్ రోషన్ అండ్ జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో నటించారు. అలాగే కథానాయికగా కియారా అద్వానీ కీలక రోల్ లో కనిపించనుంది.ఇకపోతే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్లు తారక్ అండ్ హృతిక్ రోషన్ అభిమానుల్ని విపరీతంగా ఆకట్టుకున్నాయి. వార్ 2 టీజర్ ను ఎన్టీఆర్ జ న్మ దినం సంద ర్భంగా 2025 మే 20న విడుదల చేసిన చేసిన విషయం తెలిసిందే. దీంతో టీజర్ కు నెటిజన్ల నుంచి భారీ రెస్పాన్స్ లభించింది. ఇదంతా పక్కన పెడితే.. తాజాగా సినీ లవర్స్ ఎంతగానో ఎదురు చూస్తోన్న వార్ 2 నుంచి తాజాగా ట్రైలర్ విడుదల చేశారు మేకర్స్.బ్లాక్ బస్టర్ చిత్రానికి సీక్వెల్ గా వస్తోన్న వార్ -2 ట్రైలర్ తెలుగు, తమిళంలో రిలీజ్ అయింది. ఇందులో హృతిక్ రోషన్ అండ్ తారక్ మధ్య వచ్చిన ఎలివేషన్స్ వెరే లెవల్ అని చెప్పుకోవచ్చు. అంతేకాకుండా యాక్షన్ సన్నివేశాలు అండ్ బీజీఎం ప్రేక్షకుల్లో సినిమాపై మరింత హైప్ పెంచాయి. ప్రస్తుతం విడుదలైన ట్రైలర్ సోషల్ మీడియాలో దూసుకుపోతుంది. ఇక YRF స్పై యూనివర్ స లో భాగంగా తెరకెక్కించిన ఈ చిత్రాన్ని ఆగస్ట్ 14న విడుదల కానుంది.



## అమ్మని కావాలనుంది.. కానీ

తాజాగా ఈ ముద్దుగుమ్మ తన పెళ్లిపై చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.ఇటీవల మీడియాతో మాట్లాడిన మృణాళ్, పెళ్లి విషయంలో తన ఆలోచనలు షేర్ చేసారు. 'నాకు పెళ్లి కావాలి, తల్లిగా మారాలనే కోరిక ఉంది. భవిష్యత్తులో భర్త, పిల్లలతో నిండిన జీవితం గురించి కలలు కంటూ ఉంటాను. కానీ ప్రతి విషయానికీ సరైన సమయం ఉంటుందనీ నమ్ముతాను. ప్రస్తుతం నా దృష్టి మొత్తం కెరీర్ పైనే. నటిగా ఇంకా ఎన్నో చేయాలని ఉంది. ఒకసారి కెరీర్ పరంగా సంతృప్తి పొందిన తర్వాత నా వ్యక్తిగత జీవితంపై దృష్టి పెడతా' అని


మృణాళ్ హాయిగా నవ్వుతూ చెప్పింది. ఆమె అందం, అభినయం, టాలెంట్ కి మృణాళ్ కు ఇండస్ట్రీతో సంబంధం లేకుండా మరిన్ని అవకాశాలు వచ్చే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం బాలీవుడ్, టాలీవుడ్ లో సమాంతరంగా కెరీర్ కొనసాగిస్తున్న ఈ నటికి పెళ్లిపై ఉన్న శాంతమైన దృక్పథం చాలామందిని ఇంప్రెస్ చేసింది. మొత్తంగా చెప్పాలంటే, మృణాళ్ ఠాకూర్ – కెరీర్ కి ప్రాధాన్యం ఇస్తూ, జీవితాన్ని ప్లాన్ చేసుకుంటున్న నటిగా మరోసారి మెప్పించింది.




## పార్ట్ 2 పై వీరమల్లు టీమ్ క్లారిటీ..

ముందుగా పార్ట్ 1 బ్రేక్ ఈవెన్ దాటి లాభాల బాటలోకి రావాలి, నిర్మాత ఏఎం రత్నన్ కు పెట్టుబడి నమ్మకం కలగాలి, పవన్ కళ్యాణ్ డేట్స్ అందుబాటులో ఉండాలి.. ఇవి నెరవేరితే పార్ట్ 2 మొదలవుతుంది అని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం సెకండ్ హాఫ్ లోని కొన్ని VFX సీన్లపై విమర్శలు రావడంతో, వాటిని మెరుగుపరిచి థియేటర్లలో ట్రిమ్ చేసిన వెర్షన్ చూపించాలనే దిశగా ముందుకెళ్తున్నారు. కానీ టీం మాటలు వింటుంటే బాహుబలి, కెజిఎఫ్, పుష్ప గా పార్ట్ 2 కి హైప్ వస్తుందనే స్థాయికి మాత్రం వీరమల్లు ఇంకా చేరలేకపోయినట్టు అర్థమవుతోంది. పవన్ కళ్యాణ్ కూడా 'జాగ్రత్తగా ప్లాన్ చేస్తాం.. టైం తీసుకుంటాం.. కానీ చేయడం సాధ్యమే' అని చెబుతున్నారు. ఫైనల్ గా చెప్పాలంటే – వీరమల్లు పార్ట్ 2 ఖచ్చితంగా చేయాలనే ఉద్దేశం ఉంది.. కానీ కొన్ని షరతులను దాటితే అది జరగలదు.

# హాలీవుడ్ 'మిషన్ ఇంపాజిబుల్'..



హాలీవుడ్ నటుడు టామ్ క్రూజ్ ప్రధాన పాత్రలో న టించిన లేటెస్ట్ మూవీ 'మిషన్ ఇంపాజిబుల్ : ది ఫైనల్ రెకనింగ్ '. క్రిస్టోఫర్ మేక్ క్వారీ తెరకెక్కించిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ చిత్రం మే 23న రిలీజై బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అలాగే ఇది మిషన్ ఇంపాజిబుల్ ఫ్రాంచైజీలో తెరకెక్కిన చివరి భాగం కావడంతో.. ప్రేక్షకులు ఎగబడి మరి థియేటర్స్ లో చూడటంతో.. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టిన లేటెస్ట్ చిత్రంగా నిలిచింది. అలాంటి ఈ మూవీ ఇప్పుడు ఓటీటీ రిలీజ్ కు సిద్ధమైంది. 'మిషన్ ఇంపాజిబుల్: ది ఫైనల్ రెకనింగ్' సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థలు అమోజాన్ ప్రైమ్, యాపిల్ టీవీ సొంతం చేసుకోగా.. తాజాగా స్ట్రీమింగ్ డేట్ పై అప్డేటే వచ్చింది. ఈ సినిమా ఆగ ష్ట 19 నుంచి ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రక టించింది. ఇక తెలుగులో కూడా ఇది అందు బాటులోకి వస్తుండటంతో ఆడియన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు.



## ఎవరైనా నేను రెడీ

కోలీవుడ్ తో పాటు టాలీవుడ్ లోనూ యువతలో క్రేజ్ సంపాదించుకున్న బ్యూటీ ఇవానా. 'లవ్ టుడే' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమై, మొదటి చిత్రంతోనే తన పాత్రలోని హావభావాలు, ఫ్రెష్ ఎనర్జీతో బాగా ఆకట్టుకుంది. ఇక తాజాగా 'సింగిల్' సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ఈ బ్యూటీ, కేతిక కంటే ఎక్కువగా రెస్పాన్స్ అందుకుంది. అయితే టాలీవుడ్ లో ప్రజంట్ స్టార్ హీరోలతో జోడీ కట్టే అవకాశాలు రావడానికి, వయసు పెద్ద అడ్డంకి కాదు. ప్రస్తుతం హవా కొనసాగిస్తున్న యంగ్ హీరోలతో నటించేందుకు ఆమె పర్ ఫెక్ట్. కానీ హైట్ విషయంలో చూసుకుంటే ఆమె ఎత్తు 5 అడుగులు మాత్రమే అయినా, కెమెరా యాంగిల్స్ ద్వారా ఆ లోపాన్ని కవర్ చేయవచ్చు. అయితే ఇదే విషయం మీద తాజాగా ఇవానా ఇంట్రెస్టింగ్ కామెంట్ చేసింది.'నటికి హైట్ పెద్ద అడ్డంకి కాదు. రష్మికా మందన్నా కూడా చాలా పొట్టి అయినప్పటికీ నేషనల్ క్రష్ గా మారింది. ఇప్పుడు పాన్ ఇండియా క్రేజ్ తో దూసుకెళ్తోంది' అని ఉదాహరణ కూడా ఇచ్చింది. ప్రస్తుతం టాలీవుడ్ లో అవకాశాల కోసం పూర్తిగా ఫోకస్ పెట్టిన ఇవానా, ట్రెండింగ్ యంగ్ డైరెక్టర్స్ తో కమిట్ అవ్వాలనే ఉద్దేశంతో ఉన్నట్టు సమాచారం. త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో ఓ కొత్త సినిమా అవకాశాన్ని దక్కించుకుందని టాక్. ఇక మిగతా నిర్మాతలు, దర్శకులు ఈ యువనటి టాలెంట్ ను ఎప్పటికైనా గుర్తించి, మంచి అవకాశాలు ఇస్తారో చూడాల్సిందే!

# పూరీసేతుపతి సెట్స్ లో మక్కల్ సెల్వన్..



పూరీ జగన్నాథ్ డైరెక్షన్ లో విజయ్ సేతుపతి ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ మూవీ ప్రకటించినప్పటి నుంచే ఇంట్రెస్ట్ పెంచుతోంది. ఈ సినిమాలో విజయ్ సేతుపతి ఎలాంటి పాత్ర పోషిస్తున్నాడనే దానిపై ఎప్పటి నుంచో చర్చ జరుగుతోంది. అయితే తాజాగా విజయ్ ఈ మూవీ సెట్స్ లో అడుగు పెట్టాడు. నిన్న హైదరాబాద్ చేరుకున్న విజయ్ మూవీ షూట్ ను స్టార్ట్ చేశాడు. అయితే విజయ్-నిత్యామీనన్ నటించిన 'తలైవాన్ తలైవి' మూవీ నేడు థియేటర్లలో రిలీజ్ కాబోతోంది. ఈ మూవీ రిలీజ్ సందర్భంగా సెట్స్ లో సెలబ్రేషన్స్ స్టార్ట్ చేశారు. ఆల్రెడీ బ్లాక్ బస్టర్ వైబ్ కనిపిస్తోంది అంటూ మూవీ టీమ్ ట్వీట్ చేసింది. ఇది ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.విజయ్-నిత్యా మీనన్ నటించిన ఈ సినిమా ఫ్యామిలీ డ్రామాగా రాబోతోంది. ఇక పూరీ జగన్నాథ్-విజయ్ కాంబోలో వస్తున్న మూవీ డిఫరెంట్ కథతో వస్తోంది. బెగ్గర్ అనే టైటిల్ పరిశీలనలో ఉంది. ఇందులో సంయుక్త మీనన్ హీరోయిన్ గా చేస్తోంది. దీన్ని పూరీ కనెక్ట్స్ బ్యానర్ మీద చార్మీ, పూరీ జగన్నాథ్ నిర్మిస్తున్నారు. ఈ మూవీపై మంచి అంచనాలు ఏర్పడుతున్నాయి. పూరీ జగన్నాథ్ ఇప్పటి వరకు చేసిన మాస్, యాక్షన్ డ్రామా కాకుండా.. ఒక హ్యూమన్ యాంగిల్ లో ఈ సినిమా తీస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. వరుస ప్లాపులతో ఇబ్బంది పడుతున్న పూరీ.. ఈ సినిమాతో ఎలాగైనా హిట్ కొట్టాలని చూస్తున్నాడు.

Edited, Printed, Published & Owned by **KOMARAJU SRINIVASULU** and Printed at **Ramu Graphics**, Shop No:5,Near Clock Tower Church Compound, Nalgonda District (T.S.), Published From: KOMARAJU SRINIVASULU, Village: Anthaiah Gudem, Post: Duppalapally, Mandal: Thipparthy-508247, Dist. Nalgonda, (T.S) **Editor: KOMARAJU SRINIVASULU. Cell: 7730032999, E-mail: flashindiadaily@gmail.com, www.flashindianews.com, RNI No. APTEL/2010/33229**